http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 18 జనవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# స్కిల్ వర్సిటీతో బోణి

- రేవంత్ సింగపూర్ పర్యటన..
- తొలిరోజే కీలక ఒప్పందం
- స్కిల్ యూనివర్సిటీ వీసీ, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ మధ్య ఒప్పందం
- హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే కీలక ఒప్పందం జరిగింది. సింగపూర్ ఐటీఈ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో తెలంగాణలో ఎంగ్ ఇండియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్సిటీ ఉపయోగించుకోనుంది. ఈ మేరకు స్కిల్ యూనివర్సిటీ వీసీ, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ మధ్య ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును - మిగతా3లో



## 37 రోజులు కాదు..
## దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో

- సీఎం రేవంత్‌కు తేల్చిచెప్పిన కేటీఆర్
- 100 శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం రాజీనామా చేస్తాం
- ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం.. అడుగూతనే ఉంటాం
- రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిండు.
- సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు
- పచ్చి మోసగాడు.. పచ్చి అబద్దాల కోరు సీఎం రేవంత్..
- 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి.



## 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

- ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- ఈసారి రెండు విడతలుగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్
- మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు

## రష్యా తరుపున యుద్ధంలో పోరాడి 12 మంది భారతీయులు మృతి

- రష్యా తరపున యుద్ధం చేస్తున్న 16 మంది భారతీయులు మిస్సింగ్
- ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న భారతీయులు
- ఇప్పటివరకు 12 మంది మృతి
- రష్యా సైన్యం నుంచి బయటకు వచ్చిన 96 మంది



## మహిళా సాధికారికత లక్ష్యంగా




- మహిళలకు రూ.2,500 సాయం, గ్యాస్ బండపై రూ.500 సబ్సిడీ
- నగర వాసుల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు కొత్తగా చర్యలు
- బడుగు వర్గాలతో సహా సమాజంలోని అన్నివర్గాలను సంక్షేమానికి పార్టీ కృషి

## ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్

- ఇది నకిలీ స్కామ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషంగా ఉంది
- ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడంలేదు
- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



# టార్గెట్ తెలంగాణ

- తెలంగాణ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి
- అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలవడమే లక్ష్యంగా బీజేపీ నేతల వ్యూహాలు
- రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బీజేపీ తన ఉనికిని చాటు కునే ప్రయత్నం
- వివిధ రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను ఇప్పటికే అందించింది.
- ఊహించని విధంగా జాతీయ పసుపు బోర్డును తెలంగాణకు సంక్రాంతి కానుకగా ఇచ్చిన కేంద్రం..
- తెలంగాణకు ఇది ప్రధాని మోదీ బహుమతిగా ప్రకటించింది
- పసుపుతో పట్టు సాధించేందుకు బీజేపీ కసరత్తు



హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలవడమే లక్ష్యంగా బీజేపీ నేతలు వ్యూహాలు పన్నుతున్నారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బీజేపీ తన ఉనికిని చాటు కునే ప్రయత్నం చేస్తోంది. వివిధ రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను ఇప్పటికే అందించింది. ఊహించని విధంగా జాతీయ పసుపు బోర్డును తెలంగాణకు సంక్రాంతి కానుకగా ఇచ్చిన కేంద్రం.. తెలంగాణకు ఇది ప్రధాని మోదీ బహుమతిగా ప్రకటించింది. పసుపుతో పట్టు సాధించేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించింది. కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. తెలంగాణలో ఇప్పటికే 8 అసెంబ్లీ, అంతే సంఖ్యలో ఎంపీ సీట్లతో సత్తా చాటిన కమలం పార్టీ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ సంఖ్యను అధికార పీఠంవైపు మళ్లించేలా ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్ ఇచ్చిన కేంద్ర ప్రభు త్వం - మిగతా3లో

## కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు



- 26 నుంచి కొత్త రేషన్ కార్డులు
- కొత్త రేషన్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి
- ప్రజా పాలనపై ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేస్తున్నాయి
- పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

కరీంనగర్

జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ప్రజా పాలనపై ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ - మిగతా3లో

## మహా కుంభమేళా వెళ్లే భక్తులకు సూపర్ ఆఫర్..

# ఐఆర్‌సీటీసీ సరికొత్త టూర్



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రయాగ్ రాజ్‌లో మహా కుంభమేళా అత్యంత వైభవంగా జరుగుతోంది. దేశవిదేశాల నుంచి కోట్లాదిమంది భక్తులు ఇక్కడ పుణ్య స్నానం చేయడానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. దాదాపు 40 కోట్ల మందికిపైగా ఈ మహా కుంభమేళాకు వస్తారని అధికారుల అంచనా. జనవరి 14న ప్రారంభమైన మహా కుంభమేళా మొత్తం 45 రోజుల పాటు జరుగనుంది. ఈ నేపథ్యంలోనే ప్రయాణీకుల కోసం ఐఆర్‌సీటీసీ స్పెషల్ టూర్ ప్యాకేజీని తీసుకొచ్చింది.

**దానాపూర్ ఎక్స్‌ప్రెస్..**

తెలుగు రాష్ట్రాల నుంచి ఈ మహా కుంభమేళాకు వెళ్లే భక్తుల కోసం దానాపూర్ ఎక్స్‌ప్రెస్ జర్నీతో సరి కొత్త ప్యాకేజీని ప్రకటించింది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రయాణీకుల కోసం ఎప్పటికప్పుడు స్పెషల్ టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొస్తోన్న సంగతి తెలిసిందే. ప్రయాణికుల అభిరుచులకు తగ్గట్టు అతి తక్కువ ఖర్చుతో ప్రత్యేక టూర్స్ ఆఫర్ చేస్తోంది. ఈ క్రమంలోనే మహా కుంభమేళా టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది.

**తెలుగు రాష్ట్రాల్లో..**

మొత్తం 6 రోజులపాటు అంటే 5 రాత్రులు, 6 పగళ్ల పాటు ఈ ప్యాకేజీ ఉంటుంది. 3 రోజుల పాటు ఉదయం టిఫిన్, రాత్రిపూట భోజనం ఉంటుంది. అంతేకాకుండా ట్రావెల్ ఇన్సూరెన్స్ కూడా ఉంటుంది. ఈ ట్రైన్? జర్నీ హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సికింద్రాబాద్, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమంత్రి, ఏలురు, తుని, దువ్వాడ, విజయనగరం రైల్వే స్టేషన్లలో మహా కుంభమేళకు వెళ్లాలనుకునే భక్తులు ఈ ట్రైన్? ఎక్కొచ్చు. ఈ టూర్‌లో భాగంగా భక్తులు వారణాసి కూడా కవర్ చేయవచ్చు.ఈ నెల 17, 19, 24 తేదీల్లో అదేవిధంగా వచ్చే నెల ఫిబ్రవరిలో 2, 7, 14, 16, 21 తేదీల్లో ఈ ఆధ్యాత్మిక యాత్ర టూర్ ప్రారంభం కానుంది.

**టికెట్ ధరలు ఇలా ఉన్నాయి:**

థర్డ్ ఏసీలో సింగిల్ షేరింగ్ - రూ. 48,730
డబుల్ షేరింగ్ - రూ. 31,610
ట్రిపుల్ షేరింగ్ - రూ. 29,390
5-11 ఏళ్ల చిన్నారుల కోసం..
(విత్ బెడ్) - రూ. 22,890
వితౌట్ బెడ్ - రూ. 14,650
స్లీపర్ క్లాస్‌లో సింగిల్ షేరింగ్ - రూ. 45,700
డబుల్ షేరింగ్ - రూ. 28,570
ట్రిపుల్ షేరింగ్ రూ. 26,360
5-11 ఏళ్ల చిన్నారులు:
విత్ బెడ్ రూ. 19,860
వితౌట్ బెడ్ - రూ. 11,620

## ఆసుపత్రి రూఫ్‌టాప్‌పై హెలిప్యాడ్.. ఈ తరహాలో ఇదే మొదటిది



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి అరుదైన ఘనత సాధించింది. ఆసుపత్రి రూఫ్‌టాప్‌పై హెలిప్యాడ్‌ను నిర్మించి విజయవంతంగా ట్రయిల్ రన్ నిర్వహించింది. బెహలా ఫ్లైయింగ్ క్లబ్ నుంచి బయలు దేరిన అగస్టా 109 ఎస్‌పీ హెలికాప్టర్ శుక్రవారంనాడు ఆసుపత్రి రూఫ్‌టాప్‌పై సక్సెస్‌ఫుల్‌గా ల్యాండ్ అయింది. ఎమర్జెన్సీ హెల్త్‌కేర్ సేవల్లో ఇదొక కీలకమైన మైలురాయి అని ప్రైవేటు సూపర్ స్పెషాలిటీ దేసున్ హాస్పిటల్ ప్రకటించింది. ఎమర్జెన్సీ హెల్త్‌కేర్ సేవల కోసం దేసున్ హాస్పిటల్ రూఫ్‌టాఫ్ హెలిప్యాడ్ సేవలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ జనవరి 14న అనుమతి ఇచ్చింది. తొలి ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. శుక్రవారంనాడు నిర్వహించిన ట్రయిల్ రన్ విజయవంతం కావడంపై దేసున్ ఆసుపత్రి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డెరెక్టర్ సాజల్ దత్తా సంతోషం వ్యక్తం చేశారు. "ఇది మా అందరికీ గర్వకారణం. తీవ్ర ప్రాణాపాయంలో చిక్కుకున్న పేషెంట్లకు ఎమర్జెన్సీ సేవలు అందించేందుకు ఈ హెలిఫ్యాడ్ ఎంతో ఉపయోగపడుతుంది. పశ్చిమబెంగాల్‌కు మాత్రమే కాకుండా ఈశాన్య, తూర్పు భారతదేశంలోని వారందిరికీ ఈ అత్యవసర సేవలు అందుబాటులోకి తెస్తా" అని సాజల్ దత్తా తెలిపారు.

## కంగనా 'ఎమర్జెన్సీ'కి వ్యతిరేకంగా పంజాబ్‌లో నిరసన





**చండీఘడ్:** సినీ నటి కంగనా రనౌత్ నటించిన ఎమర్జెన్సీ చిత్రం ఇవాళ రిలీజ్ అవుతున్నది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తీశారు. అయితే ఆ ఫిల్మ్ రిలీజ్‌ను వ్యతిరేకిస్తూ ఇవాళ పంజాబ్‌లో సిక్కులు ఆందోళనకు దిగారు. అమృత్‌సర్‌లోని ఓ సినిమా హాల్ వద్ద భారీ సంఖ్యలో ఎస్‌జీపీసీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఎమర్జెన్సీ చిత్రంపై బ్యాన్ విధించాలని ఎస్జీపీసీ పంజాబ్ సర్కార్‌ను కోరింది.పంజాబ్‌లోని అన్ని సినిమా హాళ్లలో షోలను రద్దు చేయాలని కోరింది. కాంగ్రెస్ ఎంపీ, పంజాబ్ చీఫ్ అమరిందర్ సింగ్ రాజా.. మాట్లాడుతూ.. ఇలాంటి సినిమాలు తీసినప్పుడు, ఆ చిత్రాల్లో వాస్తవాలను వక్రీకరిస్తారని పేర్కొన్నారు. మసాలా లేకుండా సినిమా సక్సెస్ కాదన్నారు. ప్రజల్ని ఎంటర్‌టైన్ చేసేందుకు ఇలాంటి సినిమాలు తీయడం సరికాదన్నారు. ప్రభుత్వాలు, సెన్సార్ బోర్డులు .. ఇలాంటి చిత్రాలపై నిఘా పెట్టాలన్నారు. చిత్రంలో చూపించింది నిజం కాదు అని, అది కేవలం ఓ స్క్రిప్ట మాత్రమే అని ఆయన పేర్కొన్నారు.

## 255 మంది అధికారులకు నోటీసులు.. విషయం ఏంటంటే..




**బళ్లారి(బెంగళూరు):** ప్రభుత్వ అధికారుల పనితీరుపై జిల్లాలో 95 ఫిర్యాదులు నమోదు కాగా, వాటిని ఈ నెల 18వ తేదీన ఉప లోకాయుక్త అధికారి జస్టిస్ బి.వీరప్ప విచారించనున్నారు. వివిధ శాఖలకు చెందిన 255 మందిపై అధికారులు 95మంది లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. వీరందరికి జిల్లా లోకాయుక్త ఎస్పీ ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఈ నెల 18వ తేదీన జరగనున్న ఉప లోకాయుక్త విచారణలో నోటీసులు అందుకున్న అధికారులు, ఆయా శాఖల ప్రధాన అధికారులు విచారణ కు హాజరు కావాల్సి ఉందని నోటీసులో సూచించారు. అన్ని కేసులు విచారణ జరపనున్న ఉప లోకాయుక్త అధికారి అదేరోజు ఆదేశాలు జారీ పిర్యాదులు పరిష్కరించనున్నట్లు సమాచారం. చాలా వరకు కేసులు ఇప్పటికే విచారణ జరిగాయి. ఇంకా కొన్నికేసులు విచారణ చేయాల్సి ఉంది. ఉప లోకాయుక్త అధికారి బళ్ళారి పర్యటన నేపథ్యంలో జిల్లా పాలనామండలికి చురుకు ముట్టినట్లు అయింది. లోకాయుక్త అధికారులు ఏ ప్రభుత్వ కార్యాలయానికి ఎపుడు వస్తారోనని అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. దీంతో రాత్రిపగలు తేడాలేకుండా ఆఫీసుల్లో ఫైళ్ళు సర్దేపనిలో నిమగ్నమయ్యారు. జిల్లాధికారి ఆధ్వర్యంలో ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి కార్యాలయాల్లో ఎలాంటి దోషాలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో క్రింది స్థాయి ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయం ముఖ్యస్తులు విశ్రాంతి లేకుండా పనులు చేయిస్తున్నారు. గురువారం ఉపలోకాయుక్త అధికారి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తెల్లవారు జామున బళ్ళారి ఏపీఎంసీ, జిల్లా ఆసుపత్రి, తాసీల్దారు కార్యాలయం, బళ్ళారి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాల(బిమ్స్)లో రోగులకు అందుతున్న వైద్యసేవలు గురించి పర్యవేక్షించడం గమనార్హం. జిల్లాస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అవినీతికి సంబంధించి 30 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు, ఇందులో 15ఏళ్ళ క్రితం నమోదైన కేసులు ఉన్నట్లు తెలిసింది. కొన్నికేసులకు సంబంధించి చార్జ్‌షీట్ వేసేందుకు సంబంధిత అధికారుల నుండి అనుమతి కోరినట్లు తెలిసింది. కొన్ని అభ్యర్థులు తిరస్కరించగా, కొన్ని అభ్యర్థలు మంజూరు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ఒక ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ఈ వాస్తవాలు వెలుగుచూశాయి కేసుల స్వరూపం భిన్నంగా ఉండడంతో 18న విచారణ జరగనుందని అధికారుల సమాచారం.

## బార్‌లో అసభ్యకర ప్రవర్తన.. 40 మందిపై కేసు నమోదు



**థానే:** మహారాష్ట్రలోని థానే జిల్లాలోని ఓ బార్‌లో అసభ్యకర ప్రవర్తన కింద 40 మందిపై కేసు నమోదు చేశారు. దీంట్లో 8 మంది మహిళా సర్వర్లు, మరికొంత మంది కస్టర్లు కూడా ఉన్నారు. బార్‌లో ఆ వ్యక్తులు అభ్యంతరకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కళ్యాణ్-షిల్ రోడ్డు మార్గంలో ఉన్న బార్‌లో అర్థరాత్రి అధికారులు తనిఖీ నిర్వహించారు. ఆ సమయంలో బార్‌లో అసభ్యకర సంఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. జనవరి 14వ తేదీ రాత్రి ఈ ఘటన జరిగింది. డోంబివాలిలోని మన్‌పాడా పోలీసులు.. బార్‌తో లింకున్న 23 మంది పురుషులపై కేసు బుక్ చేశారు. 8 మంది మహిళా సర్వర్లు, 8 మంది కస్టమర్లపై కూడా ఆ కేసు నమోదు చేశారు. కేసుతో లింకున్న ఎవర్నీ అరెస్టు చేయలేదు.

## సైఫ్ అలీ ఖాన్ కేసు.. పోలీసుల మరో ట్విస్ట్

ప్రముఖ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి హాట్ టాపిక్‌గా మారింది. దేశంలోని అన్ని చిత్రపరిశ్రమలను ఉలిక్కిపడేలా చేసిన ఈ కేసులో ఒక్కొక్కటిగా సంచలన విషయాలు బయటపడుతున్నాయి. గంటకో మలుపు తిరుగుతున్న ఈ కేసులో తాజాగా ముంబై పోలీసులు మరో బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. వాడు వీడు కాదని.. అసలు నిందితుడు తమ అదుపులో లేడంటూ బాంబు పేల్చారు. ఇప్పటివరకు ఎవర్నీ అరెస్ట్ చేయలేన్నారు. సైఫ్ అలీ ఖాన్ కేసులో నిందితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారంటూ ఉదయం కథనాలు వచ్చాయి. దీనిపై పోలీసులు రియాక్ట్ అయ్యారు. పొద్దున బాంద్రా పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చిన వ్యక్తికి సైఫ్ మీద దాడితో సంబంధం లేదని స్పష్టం చేశారు. నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. నిందితుడు తమ అదుపులో ఉన్నాడని వస్తున్న పుకార్లలో నిజం లేదని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎవర్నీ అదుపులోకి తీసుకోలేదని చెప్పుకొచ్చారు.

## రష్యా తరుపున యుద్ధంలో పోరాడి 12 మంది భారతీయులు మృతి

**న్యూఢిల్లీ:** ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న 16 మంది భారతీయులు కనిపించకుండా పోయినట్టు విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో 126 మంది భారతీయులు పాల్గొన్నట్టు సమాచారం ఉందని తెలిపారు. వీరిలో 96 మంది సైన్యం నుంచి బయటకు వచ్చారని చెప్పారు. వీరిలో కొందరు స్వదేశానికి తిరిగొచ్చారని వెల్లడించారు. ఇప్పటి వరకు యుద్ధంలో పోరాడుతూ 12 మంది మరణించారని తెలిపారు. అక్కడే ఉండిపోయిన వారిని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరుపున పోరాడిన భారతీయుల్లో 12 మంది మరణించారు. మరో 16 మంది ఆచూకీ తెలియడం లేదు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని నిర్ధారించింది. యుద్ధంలో మరణించిన భారతీయుల మృతదేహాలను, గాయపడిన వారిని దేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరుపున ఫైట్ చేసిన కేరళకు చెందిన బినిల్ బాబు మరణించాడు. గాయపడిన మరో భారతీయుడు జైన్ టికె, మాస్కోలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, తాజా మరణాల నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరుపున పోరాడుతున్న భారతీయులపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు 126 మంది భారత పౌరులు రష్యా సైన్యంలో పని చేశారని తెలిపారు. 96 మందిని రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేయడంతో వారు దేశానికి తిరిగివచ్చినట్లు చెప్పారు. మరోవైపు రష్యా సైన్యంలో చేరిన వారిలో 12 మంది భారతీయ పౌరులు మరణించారని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం రష్యా ఆర్మీలో 18 మంది భారతీయులు మిగిలి ఉన్నట్లు చెప్పారు. అయితే వీరిలో 16 మంది ఆచూకీ తెలియడం లేదని అన్నారు. వారు తప్పిపోయినట్లుగా రష్యా పేర్కొన్నదని వివరించారు. మిగిలిన భారతీయులను రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేసి త్వరగా స్వదేశానికి పంపాలని ఆ దేశాన్ని భారత్ కోరిందన్నారు.

## ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్




**న్యూఢిల్లీ:** ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్ అని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఇది నకిలీ స్కామ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు. కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని అన్నారు. కాగా, ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడంలేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5 లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకం చేయాలని డిసెంబర్ 24న ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. మరోవైపు ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఆయుష్మాన్ భారత్ అమలు కోసం ఒప్పందం చేసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. కేంద్రం, ఇతరుల స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది.

## మహిళా సాధికారికత లక్ష్యంగా




న్యూఢిల్లీ: దేశ రాజధాని వాసులకు పలు సంక్షేమ చర్యలకు భరోసా ఇస్తూ భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పత్ర-1'ను శుక్రవారంనాడు ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ మేనిఫెస్టోను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విడుదల చేశారు. ఓటర్లను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగా ఢిల్లీలోని ప్రతి మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని బీజేపీ ప్రకటించింది. మహిళా సాధికారికత లక్ష్యంగా వారికి మరింత ఆర్థిక పరిపుష్టి కల్పిస్తామని హామీ ఇచ్చింది. పెరుగుదుల ధరవరలతో గృహాలపై పడుతున్న భారాన్ని దష్టిలో ఉంచుకుని ఎల్పీజీ సిలెండర్లపై రూ.500 సబ్సిడీ ఇస్తామని వాగ్దానం చేసింది. మేనిఫెస్టో విడుదల అనంతరం జేపీ నడ్డా మీడియాతో మాట్లాడుతూ, నగర వాసుల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు కొత్తగా చర్యలు తీసుకుంటూ అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెప్పారు. బడుగు వర్గాలతో సహా సమాజంలోని అన్నివర్గాలను సంక్షేమానికి పార్టీ కృషి చేస్తుందన్నారు. 2014లో తాము 500 వాగ్దానాలు చేశామని, 499 వాగ్దానాలను అమలు చేశామని, 2019లో 235 వాగ్దానాల్లో 225 నెరవేర్చామని చెప్పారు. తక్కినవి కూడా వివిధ దశల్లో అమలుకు సిద్ధమవుతున్నాయని నడ్డా చెప్పారు.

**మేనిఫెస్టోలో కీలక వాగ్దానాలు**

-మహిళా సమృద్ధి యోజన కింద రూ.2,500 ఆర్థిక సాయం
-ఢిల్లీలోని పేద మహిళలకు రూ.500 సిలెండర్ సబ్సిడీ
-ప్రతి హెూలి, దిపావళికి ఒక సిలెండర్ ఉచితం
-మహిళలకు 6 న్యూట్రీషనల్ కిట్‌లు, గర్భిణీ స్త్రీలకు రూ.21,000 సాయం
-తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఆయుష్మాన్ భారతి యోజనకు నిర్ణయం, అదనంగా రూ.50,00 హెల్త్ కవర్.

## 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఖరారయ్యారు. రెండు విడతలుగా జరిగే ఈ సమావేశాల్లో తొలి విడత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకూ జరుగుతాయి. పార్లమెంటు సమావేశాల షెడ్యూల్ ప్రకారం, ఈనెల 31న పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభవుతాయి. ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న, రవిదాస్ జయంతి నేపథ్యంలో ఫిబ్రవరి 12న పార్లమెంటు కార్యకలాపాలకు సెలవు ఇవ్వాలని నిర్ణయించారు. శుక్రవారం సాయంత్రం అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

http://www.agnidharanews.com
అగ్నిధార

# 37 రోజులు కాదు.. దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో..

**రంగారెడ్డి :** 37 రోజులు కాదు దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో.. భయపడేటోడు ఎవడూ లేడు అని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం.. అడుగూతనే ఉంటాం. పేదల తరపున కొట్లాడుతూనే ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు వస్తారు.. చేయి గుర్తుకు ఓటేయండి అని అడుగుతారు. మీ సీఎం రైతుభరోసా కింద ఎకరానికి 17500 చొప్పున బాకీ ఉన్నాడు.. ఆ డబ్బులు చెల్లిస్తే ఓట్లు వేస్తామని చెప్పండి. బాకీ ఉన్నోన్ని అడిగినట్టు గల్లా పట్టుకుని అడగాలి.. అభయ హస్తం భస్మాసుర హస్తం అయిపోందని నిలదీయాలని ఆడబిడ్డలకు, రైతులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మహిళలకు చిలుకకు చెప్పినట్టు చెప్పిండు కేసీఆర్. కాంగ్రెసోళ్లను నమ్మకండి అని చెప్పిండు. నెలకు 2500 పడ్డాయా..? 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు అయ్యాయా.? కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ఈ ఏడాది 30 వేలు బాకీ ఉన్నాడు. ఓట్లు అడిగితే 30 వేలు చెల్లించి ఓట్లు అడగండి అని కాంగ్రెసోళ్లకు చెప్పండి. రేపు తప్పిదారి.. 12 వేలు ఇస్తుండుగా అని ఓట్లు వేస్తే.. మళ్లీ ఇవ్వడు. ఓట్లప్పుడు మాత్రమే పైసలు ఇస్తడు.. సర్పంచ్ ఎన్నికలప్పుడు వేస్తడు.. మళ్లీ నాలుగేండ్ల వరకు కనిపించడు. కాబట్టి రైతుబీమా, రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎక్కడ అని నిలదీయండని రైతులకు, ఆడబిడ్డలకు కేటీఆర్ సూచించారు.

ఈ ఏడాది కాలంలో నాలుగైదు లక్షల లగ్గాలు అయ్యాయి. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా ..? బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా..? పెళ్లైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు.. పచ్చి అబద్దాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా..



పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు.

**100 శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం రాజీనామా చేస్తాం.**

రాష్ట్రంలో ఏ ఒక్క ఊరిలోనైనా వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలమంతా రాజీనామా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇవాళ పేపర్లలో బెస్ట్ జోక్ చూసినా.. రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయిండు.. అక్కడ స్పీచ్ ఇస్తుండు.. తెలంగాణలో మొత్తం ఉద్ధరించిన.. ఢిల్లీలో కూడా ఉద్ధరిస్తానని, మీరు నా మాట నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వండి. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాం.. రుణమాఫీ చేశాను. 100 రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా.. ఢిల్లీలో కూడా అదే చేస్తానని రేవంత్ రెడ్డి చెబుతున్నాడు. అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా..? కూట్లో రాయి తీయనోడు.. ఏట్లో రాయి తీస్తాడా..? సీఎం అబద్ధాలు చెప్పొచ్చునా..? ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ అమలైంది.. అది కూడా ఫ్రీ బస్సు. మా ఊరికి బస్సే దిక్కు లేదు అని కొందరు లొల్లి పెడుతున్నరు. మీరు తిట్టే తిట్లకు రోషమున్నడు అయితే బకెట్లో నీళ్లు నింపుకుని దాంట్లో దూకి చచ్చిపోతాడు. కానీ ఆయన రేవంత్ రెడ్డి.. ఆయనకు రోషం, సిగ్గు లేదు. అబ్దదాలు చెప్పుడు ఆయనకు అలవాటు. ఒక్క మాట అడుగుతున్నా.. ఊర్లల్లో ఒక మాటిస్తే, బాకీ ఇస్తే తిరిగి ఇవ్వకపోతే కేసు పెడుతాం.. 420 కేసు పెడుతాం.. చీటింగ్ చేసిండు అని. మరి ఇన్ని మోసాలు చేసిన కాంగ్రెస్ సర్కార్‌ను విడిచి పెడుదామా..? అని కేటీఆర్ ప్రజలను అడిగారు.

రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిండు. రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నాడు. కానీ పూర్తిగా రుణమాఫీ కాలేదు. నీకు నిజాయితీ ఉంటే.. నీ సొంతూరు కొండారెడ్డిపల్లెకు పోదాం.. కొడంగల్‌కు పోదాం.. రుణమాఫీ అయిందని చెప్తే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పాను. ఉలుకు పలుకు లేదు. రాష్ట్రంలో ఏ ఊరికైనా సరే.. డేట్, ప్లేస్, టైమ్ నీ ఇష్టం.. నువ్వు కాకపోతే నీ మంత్రులను పంపించు. వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే మొత్తం బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేసి పోతాం. చారణా రుణమాఫీ కూడా కాలేదు. కానీ ఇవాళ ఢిల్లీకి పోయి రుణమాఫీ చేసిన అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

కేసీఆర్ మీకు బిచ్చమేసినట్టు రైతుబంధు కింద రూ. 10 వేలు ఇస్తుండు.. నన్ను గెలిపిస్తే రూ. 15 వేలు ఇస్తానని అన్నాడు. ఏడాది దాటిపోయింది.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎన్నికలప్పుడు 7600 కోట్లు రైతుబంధు వేసేందుకు మేం సిద్ధమైతే ఈసీకి ఉత్తరం రాసిండు రేవంత్ రెడ్డి. ఈ టైమ్‌లో వేస్తే కేసీఆర్‌కు ఓట్లు వేస్తారని చెబితే మోదీ ప్రభుత్వం ఆపింది. ఎన్నికలు అయిపోయాక రైతులను ఇబ్బంది పెట్టిండు. కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి. కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిండు. వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. అందుకే ఇవాళ ధర్నా పెట్టాం. ఎందుకంటే.. ఇది ప్రారంభం మాత్రమే.. రాష్ట్రమంతా ధర్నాలు పెడుతాం. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు ఇవ్వాలి రైతుభరోసా. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వానాకాలం రైతుబందును ఎగ్గొట్టిండు.. దాన్ని కూడా విడిచి పెట్టొద్దు అని కేటీఆర్ చెప్పారు.

# టార్గెట్ తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

త్వరలోనే రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టును కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. దేశంలో ఇలాంటి రైల్వే ప్రాజె క్టు ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలోనూ లేదు. తెలంగాణకు ఇస్తే మాత్రం అదో పెద్ద అఛీవ్‌మెంట్ అవుతుంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్న జాతీయ రహదారుల ప్రాజెక్టులను దాదాపుగా మంజూరు చేస్తూ వస్తున్నారు. రాష్ట్ర రహదారులను కూడా జాతీయ రహదారులుగా మార్చేందుకు కేంద్రం అంగీకరిస్తోంది. దీనికి తోడు అనేక కొత్త రైల్వే ప్రాజెక్టులను సైతం రాష్ట్రానికి మంజూరు చేస్తున్నారు. హైదరాబాద్, కాచిగూడ, సికింద్రాబాద్, చర్లపల్లి సహా 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ. 2వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సైతం కేంద్రం ఇచ్చింది. దీంతో తెలంగాణకు ఊహించని విధంగా ప్రాజెక్టులు కేంద్రం నుంచి తరలివస్తున్నాయి. భవిష్యత్తులో తెలంగాణలో అధికారం చేజిక్కించుకునే లక్ష్యంతోనే బడ్జెట్ కేటాయింపులు లభిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మొదట కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వమంటే ఇవ్వమని పార్లమెంట్ సాక్షిగా చెప్పింది ఎన్డీఏ సర్కారు. దీంతో కోచ్ ఫ్యాక్టరీ రాదని ఇక్కడి ప్రజలు, రాజకీయ నాయకులు భావించారు. ఆ తర్వాత ఎవరూ ఊహించని విధంగా వ్యాగన్ వర్క్‌షాపును కాస్త కోచ్ ఫ్యాక్టరీగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే సీన్ నిజామాబాద్‌లోనూ రిపీట్ అయ్యింది. అక్కడ పసుపు బోర్డును ఇవ్వలేమని పేర్కొంటూ మొదట స్పైసెస్ బోర్డు రీజినల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇది నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌కే కాదు తెలంగాణ బీజేపీకే శరాఘాతంగా మారుతుందని అంతా భావించారు. సీన్ కట్ చేస్తే స్పైసెస్ రీజినల్ కార్యాలయం పోయి జాతీయ పసుపు బోర్డు కూడా ఏర్పాటయ్యింది. ఓ సాధారణ బీజేపీ కార్యకర్తను ఈ బోర్డుకు చైర్మన్‌గా నియమించడం



గమనార్హం. 2014లో టీడీపీతో పొత్తు పెట్టుకున్న బీజేపీ అనంతరం ఒంటరి పోరుకు ప్రాధాన్యమిచ్చి ఎన్నికల్లో బలాన్ని పెంచుకుంటూ వస్తోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 6 శాతం ఓట్లతో ఒక్క సీటే గెలిచిన బీజేపీ, 5 నెలల వ్యవధిలో జరిగిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 19 శాతం ఓట్లతో 4 స్థానాల్లో గెలిచింది. తర్వాత జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఊహించని విధంగా గణనీయమైన సీట్లు సాధించి, హుజురాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచి ప్రత్యామ్నాయ పార్టీగా ఎదిగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సంస్థాగత సమస్యలతో 13 శాతం ఓట్లతో 8 స్థానాలకే పరిమితమైంది. 6 నెలల వ్యవధిలో జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో 35 శాతం ఓట్లతో 8 స్థానాల్లో గెలిచింది. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రంలో ఎవరున్నా.. ఢిల్లీలో మోదీయే ఉండాలనే లక్ష్యంతో ప్రజలు తీర్పు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు పొందిన బీజేపీకి ఇప్పుడు బీఆర్ఎస్ బలహీనపడడం ఒక మంచి అవకాశంగా చూస్తోంది. 8 స్థానాల్లో గెలిచిన పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే 56 అసెంబ్లీ సెగ్మెంట్లలో కూడా పార్టీ బలోపేతానికి ఎంపీలు కృషి చేస్తే సగం సీట్లలో పార్టీ పటిష్టపడినట్లే. గెలిచిన 8 మంది ఎంపీలు, రెండో స్థానంలో నిలిచిన మరో ఏడుగురు ఎంపీ అభ్యర్థులతో పాటు ఇప్పటికే ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు కూడా కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేసేలా అధిష్ఠానం వ్యూహాలు రూపొందిస్తున్నది. అధిష్ఠానం రాష్ట్రానికి తాయిలాలు ప్రకటిస్తే రాబోయే ఎన్నికల్లో తాము ప్రచారం చేసుకునేందుకే కాకుండా ప్రజల్లోనూ విశ్వాసం ఏర్పడుతుందని పార్టీ నేతలు చెప్తున్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలు... పీఛే మూడ్

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయాల్లో మార్పు కనిపించింది. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా చేరిన వారిని బీఆర్ఎస్ హైకమాండ్ కు అత్యంత సన్నిహితులైన వారు ఉన్నారు. అదే సమయంలో ఇంకా చాలా మంది చేరేందుకు సిద్ధంగా ఉన్నారని గతంలో కేసీఆర్ చేసినట్లుగా బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఫిరాయింపుల నెంబర్ పది మందితోనే ఆగిపోయింది. ఇప్పుడు చేరిన ఆ పదిమందిలోనూ కొంత మంది వెనక్కి వెళు తనారన్న ప్రచారం ఊపందుకుందిదానం నాగేందర్ కాంగ్రెస్ కు మెల్లగా దూరమవుతున్నారని ఆయన మాటల్ని బట్టి రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి కిషన్ రెడ్డికి గట్టిపోటీ ఇచ్చారు. అయితే తనకు కాంగ్రెస్ సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అనుకుంటున్నారు. అసలు పట్టించుకోవడంలేదన్న ఉద్దేశంతో మళ్లింది కొత్త కొత్త ప్రకటనలు ప్రారంభించారు. కేటీఆర్ ప్రకటనలను సమర్థిస్తూ మీడియాతో మాట్లాడుతున్నారు. ఫార్ములా ఈ రేసు వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని.. అందుకే తాము నిధులు మంజూరు చేశామని కేటీఆర్ చెబుతున్నారు. ఇదే వాదనను దానం నాగేందర్ సమర్థించారు. పార్ములా ఈ వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందన్నారు. అదే సమయంలో హైడ్రా పై కూడా నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల ప్రజలకు.. హైదరాబాద్‌కు చాలా నష్టం జరుగుతోందన్నారు. యూట్యూబ్ చానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఆయన కొన్ని వ్యాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీలో కేటీఆర్ పై బూతులు మాట్లాడిన వైనం, హెచ్చరించిన వైనం తప్పేనని.. ఆ విషయంలో తాను కేటీఆర్ ను వ్యక్తిగతంగా కలిసి క్షమాపణలు చెప్పానని అంటున్నారు. దానం నాగేందర్ తీరు చూస్తే.. ఏదో తేడాగా ఉందన్న అభిప్రాయానికి కాంగ్రెస్ నేతలు వస్తున్నారు. గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ తో మళ్లీ టచ్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికను కాంగ్రెస్ క్యాడర్ వ్యతిరేకించింది. పార్టీలో చేరిన తర్వాత కూడా ఎవరూ ఆయనను కలిసేందుకు రాలేదు. చివరికి ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన సరితా తిరుపతయ్య కూడా ఆయన కాంగ్రెస్ లో చేరేందుకు అంగీకరించలేదు. వీరెవరినీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సముదాయించలేదని.. కాంగ్రెస్ లో ఇమడలేని పరిస్థితులు కల్పిస్తున్నారని బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భావిస్తున్నారు. అప్పట్లోనే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయనతో చర్చించి.. రాజకీయంగా హడావుడి నిర్ణయాలు తీసుకుని నష్టపోవద్దని నచ్చచెప్పారు. కారణం ఏదైనా పది మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు కాంగ్రెస్ లో చేరిపోయారు. ఇప్పుడు వారు అధికార పార్టీగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ తమకు ఇచ్చిన హమీలు నెరవేర్చినా నెరవేర్చకపోయినా.. అధికార పార్టీ ఎమ్మెల్యే అనే హోదా మాత్రం ఉంటుంది. ఈ కారణంగా ఎమ్మెల్యేలు వెనక్కి వెళ్లేందుకు పెద్దగా ఆసక్తి చూపించరని అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ తమ ఎమ్మెల్యేలు వెనక్కి వస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నారు కానీ అది జరగదని అంటున్నారు.

## స్కిల్ వర్శిటీతో బోణి

-మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం తరఫున అకడిమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది.

**సింగపూర్ మంత్రితో...**

కాగా.. ఈరోజు ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వీవీఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ భేటీలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత.. వాటి విలువ ఎంతంటే..



**హైదరాబాద్:** నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 190 గ్రాముల హెరాయిన్, ద్విచక్రవాహనం, మొబైల్స్ సహా ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 23 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మీడియాకు రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు వివరాలు తెలిపారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన మహేష్, మహిపాల్‌గా గుర్తించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో అధిక ధరలకు నిందితులు హెరాయిన్ విక్రయిస్తున్నారని అన్నారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారైనా నేరేడ్‌మెట్ పరిధిలో స్థిరపడ్డారని అన్నారు. వినియోగదారులకు డ్రగ్స్ చేరవేయడంలో వివిధ పద్ధతులు వాడుతున్నారన్నారు. నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేసే వారిగా పనిచేస్తున్నారని తెలిపారు. గ్యాస్ రిపేర్‌కు సంబంధించిన పరికరాల్లో ప్యాక్ చేసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని అన్నారు. గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లలో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారని తెలిపారు. అనుమానం రాకుండా ఇలాంటి టెక్నిక్స్ వాడుతున్నారని చెప్పారు. ఓలా, ఊబర్, రాపిడో సహా ఇతర మార్గాల ద్వారా వీటిని కస్టమర్లకు చేరవేస్తున్నారన్నారు. 200 గ్రాముల హెరాయిన్ లక్ష రూపాయలకు కొనుగోలు చేసి... దానిని దాదాపు రూ. 23 నుంచి 25 లక్షల వరకు విక్రయిస్తున్నారన్నారు. రాజస్థాన్‌కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. 2024 నుంచి ఇప్పటి వరకు రాచకొండ పరిదిలో దాదాపు రూ. 88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశామని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని చెప్పారు. పిల్లలు, యువత ఇలాంటి మత్తు పదార్థాలకు బలికావద్దంటే... ప్రజల సహకారం కూడా కావాలని చెప్పారు. డ్రగ్స్ సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కళాశాలల్లోకి వెళ్లి యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నిన్న జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించి తమ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు కూడా వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారని సీపీ సుధీర్ బాబు తెలిపారు.

## కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు. కాగా.. ఆరు గ్యారెంటీలను రేవంత్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసింది. ఈ మేరకు రేషన్ కార్డులపై రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కొత్త రేషన్ కార్డులను ఈ నెల26 నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపనుంది. మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్?బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## నత్తనడకన మానేరు రివర్ ఫ్రంట్ పనులు

**కరీంనగర్ :** జిల్లాల పునఃర్విభజనతో చారిత్రక, పర్యాటక ప్రాధాన్యతను కోల్పోయిన కరీంనగర్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గత ప్రభుత్వం మానేర్ రివర్ ఫ్రంట్ మంజూరు చేసింది. 470 కోట్లు మంజూరు చేసి మానేర్ తీరాన్ని మరో సబర్మతిలా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందించింది. మానేర్ వాగులో బోటింగ్, థీమ్ పార్క్, ఎల్ఎండీలో కేసీఆర్ ఐలాండ్ ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. రివర్ ఫ్రంట్ పనులు చేపట్టి ఏడాది లో పూర్తి చేయాలని సంకల్పించారు. అంతలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో మణిహారం అనుకున్న మానేర్ రివర్ ఫ్రంట్ పనులు మరుగునపడ్డాయి. మానేర్ నది ప్రధాన గేట్ల దిగువన దాదాపు 3 కి.మీ మేర నిర్మించే మానేర్ రివర్‌ంట్ ఫ్రంట్ పనుల ప్రగతిలో ఆరంభ శూనత్వమనేది స్పష్టంగా కనిపిస్తోంది. దాని నిర్మాణానికి రూ.470 కోట్లను వెచ్చించాలనుకున్నారు. నీటిపారుదల, పర్యాటక శాఖలు నిర్మాణ బాధ్యతలు చేపట్టాయి. ఇరువైపులా మట్టి, రాళ్లను నింపే పని మాత్రమే పూర్తయింది. మొదటి దశ పనుల్లో భాగంగా దాదాపు 74 శాతం పని పూర్తయినట్లు అధి కారులు చెబుతున్నారు. ఇందుకోసం రూ. 201 కోట్లు ఖర్చు చేశారు. ఈ ఏడాది మే నాటికి ఈ మొదటి దశ పనులు పూర్తికావాల్సి ఉండగా.. వచ్చే ఏడాది నాటికి కొలిక్కి వచ్చే వీలుంది. మానేర్ డ్యామ్ గేట్ల నుంచి చేగుర్తి వరకు ఐదు చెక్ డ్యామ్ లు నిర్మించి 12 ఫీట్ల వరకు నీటి నిల్వచేసి ఓటింగ్ ఏర్పాటు చేయాలని మానేర్ రివర్ ఫ్రంట్ లక్ష్యం. ఈ చెక్ డ్యామ్ లు ఆరు నెలల కిందటే పూర్తి చేయాలి. సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఇనుప చువ్వలు ఉండిపోయాయి. పిల్లర్ల నిర్మాణాన్ని ఇంకా చేపట్టాల్సి ఉంది. మొత్తంగా 15 ఫిల్లర్లలో ఒకదాన్ని మాత్రం సిమెంట్ తో నిర్మించి వదిలేశారు. దీన్ని పూర్తి చేస్తేనే పర్యాటకుల ఆహ్లాదానికి అవకాశం ఉంటుంది. పైగా ఇరువైపులా నిర్మించిన మట్టి కట్టలో ఒకవైపు 32 బ్లాక్స్ పూర్తి కాగా, మరో వైపు ఇంకా సగం మట్టి, రాళ్లు నింపాల్సి ఉంది. ఇటీవల మళ్లీ మిగులు పనుల కోసం రూ.234 కోట్లు విడుదలయ్యాయి. వీటితో రెండో దశ పనులను చేపట్టబోతున్నారు. గతంలో నిర్మించకుండా వదిలేసిన మురుగు, వరదకాలువల కోసం రూ.60 కోట్లు వెచ్చించబోతున్నారు.

# సంపాదకీయం

## సిఎం అభ్యర్థిలేని ఢిల్లీ ఎన్నికలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా, ఏ రాజకీయ పార్టీ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రజల ముందు ఉంచలేని పరిస్థితుల్లో జరుగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అధికార పార్టీకి ఎదురులేని నాయకుడైనప్పటికీ చట్టపరమైన చిక్కుల కారణంగా వారు ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చెప్పలేకపోతున్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండింటికీ దేశ రాజధానిలో తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడానికి ప్రజాదరణ పొందిన లేదా బలమైన నాయకుడే లేరు. స్థానిక నాయకత్వం లేకపోవడంతో, వారు ఓటర్లను ఆకర్షించడానికి బయటి నుండి 'దిగుమతి చేసుకున్న' నాయకులు లేదా తమ హైకమాండ్‌లపై ఆధారపడుతున్నారు. మాజీ ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడిని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడం ద్వారా బిజెపి గతంలో ఒకసారి తప్పటడుగు వేసింది. ఓటర్లను లేదా బిజెపి కేడర్‌ను కూడా ఆమె ఉత్సాహపరచడంలో విఫలమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆమె పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత, ఆమె ప్రజాజీవితంలో ఎక్కడా కనిపించలేదు. అరవింద్ కేజ్రీవాల్ అధికార ఆప్‌కి కిరీటం లేని నాయకుడు కావడంతో సాధారణంగా అందరూ ఆ పార్టీ ముఖ్యమంత్రిగా భావిస్తున్నప్పటికీ ఆయన చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆయన అధికారిక ఫైళ్లపై సంతకం చేయలేరు లేదా సిఎం కార్యాలయంలోకి ప్రవేశిం పలేరు. దానితో ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆప్ చెప్పలేకపోతున్నది. దానితో బిజెపి మార్గంలో ఆప్ కేజ్రీవాల్, సిఎం ఆతిశీ అనే డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ప్రస్తావిస్తున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి చాలా ముందుగానే తన అభ్యర్థులందరినీ ప్రకటించడం ద్వారా ఆప్ సౌకర్యవంతమైన స్థితిలో ఉండగా, అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ చివరి వరకు తికమకపడుతున్నాయి. అంతర్గత కలహాలు, బలమైన అభ్యర్థులను గుర్తించడంలో అనిశ్చితి వారి ఎంపికలను కష్టతరం చేశాయి. మొదట్లో, బిజెపి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని సిఎం అభ్యర్థి కాబోతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తల బలమైన వ్యూహాత్మక నిర్వహణతో హర్యానా, మహారాష్ట్రాలలో గొప్ప ప్రయోజనం పొందిన తర్వాత, బిజెపి ఇప్పుడు సొంతంగా సిఎం అభ్యర్థులను ప్రకటించే సాహసం చేయలేకపోతోంది. 26 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్థాలు, ఇవికాకుండా కాలుష్యం..ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక, సైతం బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. వారు కేజ్రీవాల్ ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రజలను 'ద్వేషిస్తున్నాడని' ఆరోపించడంపై దృష్టి సారించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి తీసుకువచ్చిన నమోదిత ఓటర్లలో అకస్మాత్తుగా, వివరించలేని పెరుగుదల ఉందని ఆప్ అభ్యంతరాన్ని వ్యక్తం చేయడాన్ని వారు ఈ విధంగా ఉపయోగించుకునే ప్రయత్నాలు చేశారు. ఏదో ఒక దుష్ప్రచారంతో ఆప్‌ను ఆత్మరక్షణలో పడవేసి ప్రయత్నం కాకుండా నేరుగా ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునే విధంగా బిజెపి ప్రచారం చేయలేకపోతున్నారు. చివరకు ప్రధాన మంత్రి సైతం వ్యక్తిగత విమర్శలతో కేజ్రీవాల్ ప్రభావం ప్రజలపై తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. అంతేగాని, ఢిల్లీ రూపురేఖలను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు. గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది. ఢిల్లీ తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేకపోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. అంబేద్కర్‌పై ఇటీవల రాజ్యసభలో హోం మంత్రి అమిత్ షా మాట్లాడిన విధానం ఈ పార్టీ పట్ల దళిత వర్గాలలో ప్రతికూల సంకేతాలు వ్యాపించేందుకు దోహదపడుతున్నాయి.

ఈ క్రమంలో 12 ఎస్సి రిజర్వుడ్ సీట్లు, మెజారిటీ దళిత ఓట్లు ఉన్న 30 నియోజకవర్గాలపై దృష్టి సారించింది. 2015, 2020 ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో 12 ఎస్సి రిజర్వుడ్ నియోజకవర్గాలలో బిజెపి ఒక్క సీటు కూడా గెలుచుకోలేక పోయింది. అంతకుముందు జరిగిన ఎన్నికల్లోనూ 2–3 సీట్లతోనే సరిపెట్టుకుంది. దళితుల ప్రాబల్యం గల నియోజకవర్గాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నప్పటికీ బిజెపి ఏమాత్రం వారిని ఆకట్టుకోగలదో చూడాల్సి ఉంది. వాస్తవానికి కేజ్రీవాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడుతుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది, ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. ముఖ్యంగా ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం వంటి అంశాలు బిజెపి నుండి యువతను, మధ్యతరగతి ప్రజలను దూరం చేస్తుంది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజ్రీవాల్, అఖిలేష్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజ్రీవాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తం చేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది.

# ఇస్రో కిరీటంలో మరో కలికితురాయి



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, ఇస్రో) ఘనమైన కిరీటంలో మరో కలికితురాయి చేరి మురిసింది. భవ్య భారతం మరో చారిత్రక అంతరిక్ష విజయం సగర్వంగా స్వంతం చేసుకుంది. 2024 ముగుస్తున్న శుభ గడియల్లో ఇస్రో ప్రయోగించిన 99వ పిఎస్ఎల్వి–సి60 మానవరహిత అంతరిక్ష ఉపగ్రహాల అనుసంధాన (స్పేస్ డాకింగ్ ఎక్సపరిమెంట్ మిషన్, స్పెడెక్స్) మిషన్‌ను 07 డిసెంబఱర్ 2024న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించగా 16 జనవరి 2025 వేకువ జామున అనుసంధాన లక్ష్యాన్ని ఛేదించడంలో విజయం సాధించిన అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన 4వ దేశంగా చేరడం ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలుస్తున్నది. ఈ అంతరిక్ష ఉపగ్రహ అనుసంధాన ప్రక్రియ విజయవంతం కావడంతో రానున్న రోజుల్లో ఇస్రో చేపట్టబోయే భారీ అంతరిక్ష యాత్రలకు కీలక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టనున్నది. స్పెడెక్స్ మిషన్ ద్వారా ఒక్కొక్కటి 220 కేజీల బరువు కలిగిన రెండు స్పేస్‌క్రాఫ్ట్ లేదా వ్యోమనౌకలను పిఎస్ఎల్వి రాకెట్ సహాయంతో భూమికి 475 కిమీ దూరంలో ఒకే కక్ష్యలో ఒక్కొక్క దానికి 15 కిమీ దూరం ఉండే విధంగా ప్రవేశపెట్టారు. ఈ రెండు స్పేస్‌క్రాఫ్టుల్లో ఒక దానిని 'టార్గెట్' అని, రెండవ దానిని 'చేజర్' అని పిలుస్తారు. ఈ రెండు వ్యోమనౌకలు 16 జనవరి 2025 ఉదయ వేళ వేగ నియంత్రణతో పరస్పరం దగ్గరకు తీసుకువచ్చి అనుసంధానం కావడంతో ఛేజర్ నెమ్మదిగా టార్గెట్‌కు చేరువై రెండు ఉపగ్రహాలు అనుసంధాన ప్రక్రియ పూర్తి కావడంతో స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం అయినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు సగర్వంగా ప్రకటించారు. స్పేస్‌క్రాఫ్టుల అనుసంధాన ప్రక్రియ టెక్నాలజీ పునాదిగా రానున్న రోజుల్లో అనేక అత్యాధునిక అంతరిక్ష సవాళ్లను అధిగమించడానికి మార్గం సుగమం అయినట్లు వివరిస్తున్నారు. స్పెడెక్స్ ప్రయోగాలతో ఉపగ్రహాల రిపేరింగ్ లేదా సర్వీసింగ్, 2035 నాటికి అంతరిక్షంలో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు, చంద్ర మండల సాంపిల్స్ తీసుకురావడం, ఒక ఉపగ్రహం లేదా వ్యోమనౌక నుంచి మరో దానికి మెటీరియల్ బదిలీ చేయడం, ఒక స్పేస్‌క్రాఫ్ట్ నుంచి మరో స్పేస్‌క్రాఫ్ట్‌లోకి మానవుల బదిలీ, విద్యుత్ శక్తి బదిలీ, చంద్ర మండలంపై ప్రయోగాలను ముమ్మరంగా చేయడం, వ్యోమనౌకలకు ఇంధనం అందించడం, వ్యోమనౌకల జీవితకాలాలను పెంచడం, బహురాకెట్ల ప్రయోగాలను సులభంగా చేయడం, మైక్రోగ్రావిటీలో భారీ మౌళిక వనరులను అసెంబ్లింగ్ చేయడం, ప్రైవేట్ భాగస్వామ్యాలతో అంతరిక్ష ప్రయోగాలకు ఊపిరులూదడం లాంటి అత్యాధునిక అంతరిక్ష ప్రయోగాలకు ప్రయోజనాలు చేకూరనుంది. 2023లో "చంద్రయాన్–3" ప్రయోగంతో ఎవరూ ప్రయత్నించని చంద్ర మండల దక్షిణ ధృవంపై వ్యోమనౌక కాలుమోపడంతో ఆ ఘనత సాధించిన నాలుగవ దేశంగా కీర్తిని గడించడం చూసాం, హర్షాతిరేకాలు వ్యక్తం చేసాం. అదే ఊపులో 2024సో ఇస్రో చేసిన అంతరిక్ష ప్రయోగాల్లో అంతర్జాతీయ అంతరిక్ష ప్రయోగాల యాత్రలో భారతం తన స్థానాన్ని పదిలపరుచుకోవడం సంతోషదాయకం. 2024లో ఇస్రో ప్రయోగించిన ముఖ్య ప్రయోగాల్లో ఎక్స్–రే అధ్యయన పిఎస్ఎల్వి–సి58, సౌర అధ్యయనానికి ఉద్దేశించిన ఆదిత్య–ఎల్1 హారంలో ఆర్బిట్, అత్యాధునిక వాతావరణ అంచనాకు ప్రయోగించిన జిఎస్ఎల్వి–ఎఫ్14/ఇన్సాట్–3డిఎస్, విపత్తు/ పర్యావరణ నిర్వహణకు ఈఓఎస్–08, సమాచార వితరణకు జిఎస్ఏటి–ఎన్2ల తో పాటు ఏడాది చివరన విజయవంతంగా ప్రయోగించిన 99వ ఇస్రో ప్రయోగం "స్పెడెక్స్" ఉపగ్రహ అనుసంధాన ప్రయోగాలు భారత అంతరిక్ష పరిశోధనలకు మచ్చుతునకలుగా నిలుస్తున్నాయి. 2025 జనవరి చివర వారంలో ఇస్రో ప్రయోగించనున్న 100వ జిఎస్ఎల్విఎంకె–2 రాకెట్ మన ఇస్రో విజయ ప్రస్థానాన్ని కొనసాగించనుంది. 2028లో తొలి వీనస్ మిషన్ చేపట్టేందుకు ఇస్రో ఏర్పాట్లు చేస్తున్నది. 2027లో నిర్వహించనున్న మరో చంద్రయాన్–4 ప్రోగ్రామ్ ద్వారా చంద్ర మండలంపై సాంపుల్స్ సేకరించి మరో ఉపగ్రహ అనుసంధానంతో వాటిని తీసుకురానున్నారు. భారత అంతరిక్ష చరిత్రలో మరో వినూత్న అధ్యాయానికి తెర లేపిన ఇస్రో రానున్న రోజుల్లో పలు అత్యాధునిక సాంకేతిక కలిగిన ఉపగ్రహాల ప్రయోగంతో ప్రపంచ దేశాలను అబ్బురపరచాలని, 2035 నాటికి మనదైన భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, నేటి డాకింగ్ ప్రయోగాలతో రేపటి అంతరిక్ష యాత్ర కొత్తపుంతలు తొక్కాలని కోరుకుందాం. స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం కావడంలో అహర్నిషలు కృషి చేసిన శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# నటపరిపాలనా సార్వభౌముడు ఎన్టీఆర్



తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లోనే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలుగా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అఖిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 44 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమిదేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్" విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉపాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకు పోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటర్" నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళ్ళు కలిగారు. 1947లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు. అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో లిమాయాబజార్' చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాస్" "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు.1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపించాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయాలు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చారు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ములాటలు, ఐదేళ్లలో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదాయం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చడం జరిగింది. ఈ క్రమంలోనే 1982 మార్చి 21న హైదరాబాద్ కు చేరి, మార్చి 29 సాయంత్రం, రాజకీయ పార్టీని స్థాపించ నున్నట్లు ప్రకటించి, "తెలుగుదేశం" అని పేరు ఖాయం చేశారు. తన "చేవ్రోలెట్" కారునే "చైతన్య రథం"గా మార్పించి, దానిపై నలు మూలలా ఆంధ్రదేశ మంతటా పర్యటించి, ప్రచారం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో, ప్రజల మనోభావాలను ప్రభావితం చేసి "ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఆత్మగౌరవ పునరుద్ధరణ" పార్టీ లక్ష్యమని చాటి, ఎన్నికల బరిలో దిగి సర్వం తానే అయి, ప్రజాకర్షణతో, ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ప్రసంగాలతో ప్రజా మద్దతు పొందారు. 1983 జనవరి 7న ప్రకటిత శాసన సభ ఫలితాలలో, 199 స్థానాలను సునాయాసంగా గెలుచుకొని, 97 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ వేయ గలిగారు. టిడిపి వ్యవస్థాపక నేతలలో ఒకరైన నాదెండ్ల భాస్కర్ రావు, 1986 ఆగస్టు 16న, నాటి దేశ ప్రధాని ఇందిర, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రాంలాల్ సహకారంతో, ఎన్టీఆర్ ను పదవీచ్యుతుని గావించి, అధికారం హస్తగతం చేసుకోగా, ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమ ఫలితంగా, సెప్టెంబర్ 16న తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయినారు. ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితాలను ప్రసాదించారు. విడిపోయిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా బాబునాయుడు, దివంగత ఎన్టీఆర్ మంత్రివర్గంలో పని చేసిన వారే కావడం విశేషం. 1985 జూన్ 1న శాసన మండలి రద్దు, హుస్సేన్ సాగర్ కట్టపై ప్రసిద్ధుల విగ్రహాల ఏర్పాట్లు, సినిమా థియేటర్లకు స్లాబ్ విధానం, 1989 లో మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దుపరచి, కొత్త మంత్రి మండలి ఏర్పాటు, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో కీలక పాత్ర, రెండు రూపాయల కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం, స్త్రీలకు ఆస్తిలో వాటా 1991 నంద్యాలలో గౌరవ సూచకంగా, నాటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు పోటీ పెట్టక పోవడం, 1989... 1994 మధ్య ప్రతిపక్ష పార్టీ నేతగా వ్యవహరించడం, 1993లో లక్ష్మీపార్వతిని వివాహ మాడటం, ఆమె సహచర్యం, తారకరాముని రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యాతి ముఖ్య అంశాలుగా మిగిలాయి.

# హిందీ సాహిత్య దిగ్గజం

డాక్టర్ హరివంశ్ రాయ్ బచ్చన్ ( 1907 నవంబరు 27 – 2003 జనవరి 18) 20 వ శతాబ్దం ప్రారంభంలో హిందీ సాహిత్యంలోని నయీ కవితా సాహిత్య ఉద్యమం లోని భారతీయ కవి. హిందీ సాహిత్యంలో సాటిలేని వారసత్వా న్ని మిగిల్చిన సాహిత్య దిగ్గజం ఆయన. 20వ శతాబ్దపు ఛాయా వాద ఉద్యమం మార్గదర్శకునిగా పరిగణించబడే హరివంశ్ రాయ్ బచ్చన్ గురించి ప్రస్తావించ కుండా హిందీ సాహిత్యం గురించి ప్రస్తావించడం సాధ్యం కాదు. 60 సంవత్స రాల పాటు సాగిన సాహిత్య జీవితంతో, బచ్చన్ 30కి పైగా కవితలు రాశారు. ప్రతి ఒక్కటి శక్తివంతమైన చిత్రాలతో, సమ కాలీన సామాజిక, రాజకీయ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉన్నాయి. హరివంశ్ రాయ్ బచ్చన్ బ్రిటిష్ ఇండియా లోని యునైటెడ్ ప్రావి న్సెస్ ఆఫ్ ఆగ్రా లోని ప్రతాప్ గఢ్ జిల్లాకు చెందిన బాబు పట్టి గ్రామం లో కాయస్థ కులంలోని శ్రీవాస్తవ వంశానికి చెందిన అవధి భారతీయ హిందూ కుటుంబంలో నవంబర్ 27, 1907న జన్మించారు. ఆయన ముందు శ్యామాను వివాహం చేసుకోగా, ఆమె త్వరగా మరణించడంతో మళ్లీ తేజీ బచ్చన్‌ను వివాహం చేసుకున్నారు. అనేక ప్రసిద్ధ కవితలు వ్రాసారు. సిల్సిలా (1981), ఆలాప్ (1977) మరియు ఫిర్ భీ (1972) అనే బాలీవుడ్ చిత్రాలలో గీత రచయి తగా కూడా పనిచేశారు. 1941 నుండి 1957 వరకు, అలహా బాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల విభాగంలో అధ్యాపకునిగా బోధించారు. ఆ తరువాత రెండు సంవత్స రాలు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన సెయింట్ కాథరీన్ కళా శాలలో ప్రఖ్యాత ఐరిష్ రచయిత డబ్ల్యూ.బి.యీట్స్ రచనలపై పి.హెచ్.డి చేసారు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో పి హెచ్ డి చేసిన మొదటి భారతీయునిగా గుర్తింపు పొందారు. హరివంశ్ రాయ్ హిందీ కవిత్వం రాసేటప్పుడు సాధారణంగా సాంప్రదాయంగా ఉపయోగించే శ్రీవాస్తవ వంశ పేరుకు బదులుగా "బచ్చన్" (బాలుడు) అనే కలం పేరును ఉపయో గించారు. భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత, అలహాబాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల సాహిత్యం బోధించారు.

# పేద ప్రజలకు వరం ముఖ్య మంత్రి సహాయనిధి

### ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో. బండోని పల్లి గ్రామానికి చెందిన జానకమ్మ అనారోగ్యంతో బాధపడుతు మెరుగైన వైద్యం కోసం హైదారాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకోవడం జరిగింది.ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి కింద మంజూరు అయినా 16.000 వేల చెక్కు బాధి తురాలికి అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ,బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ సందమల్ల అంజయ్య, ఎనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చలిచమల జ్యోతి నిరంజన్, మాజీ సర్పంచ్ గుద్ధ టీ ప్రభాకర్, మాజీ ఎంపిటిసి లింగమయ్య, జంగిలి ఆనంద్. అంజల్ యాదవ్, జోగు రవికుమార్, ఏ కుల కొండలు, లక్ష్మయ్య, అంజయ్య, రామచంద్రయ్య, జంగయ్య ,సాయికుమార్. బండోని పల్లి గ్రామస్తులు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఉప్పల వెంకటేష్ జన్మదినం, సందర్భంగా నూతన పాట ఆవిష్కరణ



### ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వేంకటేష్ జన్మదినం పురస్కరించుకుని ఉప్పల వెంకటేష్ ముఖ్య అనుచరుడు పడకల్ గ్రామ చౌటి విజయ్ కుమార్ సింగర్ భీముడుతో రాసి పాడిచ్చిన సరికొత్త పాటను శుక్రవారం హైదరాబాదులోని ఉప్పల వేంకటేష్ కార్యాలయంలో, విడుదల చేయడం జరిగింది.కల్వకుర్తిలో ప్రజల కోసంమై కదిలినాడు. అంటూ నూతన ఒరవడిని సృష్టించే కొత్త పాట రిలీజ్ కావడంతో అభిమానుల్లో ఆనందాన్ని రేకెత్తించింది.ఈ పాటలో పేద ప్రజలకు,పేద విద్యార్థులకు చేసిన గొప్ప మేలును అందులో వర్ణించారు.సింగర్ భీముడు,యవ నాయకుడు చౌటి విజయ్ కుమార్కు ఉప్పల వెంకటేష్ అభినందనలు తెలిపారు.కొత్త పాట లాంచ్లో ,తలకొండపల్లి మాజీ ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ సంఘం మాజీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, యువ నాయకుడు పబ్బ సంపత్ కుమార్, తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

### ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన పోలే అంజమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది .గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజు, మాజీ వార్డ్ మెంబర్ పాండురంగయ్య, విష్ణు, సప్పిడి చంద్రయ్య, తోట శ్రీనివాస్, జాంగిర్, ఐలయ్య, వెంకటయ్య, శ్రీశైలం, దశరథం, వరికుప్పల ఈదన్న, పైల్వాన్ లచ్చయ్య, జంగయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి జన్మ దిన వేడుకలు విజయవంతం చేయాలి

### తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండ పల్లి మండల కేంద్రంలో నేడు శనివారము ఉదయం 100:00 గంటలకు మన కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించే కేక్ కటింగ్ కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొంటున్నారు కావున తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ శ్రేణులు మరియు అభిమానులు పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

## ఎస్ఐగా పదోన్నతి పొందిన కడ్తాల్ ఏఎస్ఐ నిరంజన్ ను సన్మానం.





### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న నిరంజన్ కు ఎస్సై గా పదవీ బాధ్యతలు రావడం చాలా సంతోషకరంగా ఉందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక నాయకులతో కలిసి నిరంజన్ కు శాలవగప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ తులసిరా%శీ% నాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, శారద పాండు, మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ, నాయకులు మంగళపల్లి నరసింహ, శ్రీను, లక్ష్మణ్, రమేష్, సుదర్శన్, చిన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆర్డీఓ కి వినతి



### రైతు జేఏసీ సంఘం కల్వకుర్తి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో రుణమాఫీ సాధన పోరాట రైతు జేఏసీ ఆధ్వర్యంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని కల్వకుర్తి మార్కెట్ యార్డ్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీతో ఆర్డీవో కార్యాలయం దగ్గరికి వచ్చి ధర్నాకు దిగారు, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు అనంతరం ఆర్డిఓ కు రైతుల సమస్యలు పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఆర్డీవోకు అందజేశారు, కార్యక్రమంలో రైతు జేఏసీ నాయకులు మాజీ రైతు సమ న్వ య సమితి అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, బండెల రామచంద్ర రెడ్డి,దేశం పుల్ల రెడ్డి, కడల మల్లేష్, డొక్క లింగం,రైతులు మరియు బిఆర్ఎస్ బిజెపి పార్టీలు రైతులకు మద్దతు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా



### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికీ చెందిన, జంగారెడ్డి అనారోగ్యం తో మరణించడం జరిగింది.ఈవిషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.మరియు స్థానిక సర్పంచ్ దాసరి కిష్టమ్మ ద్వారా 1,000 రూపాయలు మొత్తం 4,000 రూపాయలను మృతుడి కుమారుడికి అందించడం జరిగింది. కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏరువ రాజాలింగం, ఉపాధ్యక్షులు దుక్కపురం రఘు, మాజీ ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోడిగంటి వెంకటయ్య, కాగుల కుమార్ యాదవ్, గొడుగు నాని, కమ్మరి పుల్లయ్య, కమ్మరి అంజయ్య,పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడేది టియుడబ్ల్యూ జేఐజేయు సంఘం





### రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్


**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే ఎకైక సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘం అని రాష్ట్ర కార్యదర్శి జి మధుగౌడ్ అన్నారు.కల్వకుర్తి పట్టణంలోని టిఎస్ యుటి ఎఫ్ భవనంలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు జి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన కల్వకుర్తి డివిజన్ టియుడబ్ల్యూజే ఐజేయు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ హాజరై మాట్లాడుతూ నిబద్ధత, నిభందనలు కలిగిన ట్రేడ్ యూనియన్ అంటే టి యు డబ్ల్యూ జే ఐజేయు సంఘం అన్నారు. నిరంతరం జర్నలిస్టుల హక్కుల సాధన, పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు. ఆనంతరం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని సంఘం 74 మంది సభ్యత్వం తీసుకున్నారు అట్టి సభ్యత్వం డబ్బులు జిల్లా అధ్యక్షుడు సంఘం సభ్యులు రాష్ట్ర కార్యదర్శి కి అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బి రామకృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణయ్య, శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల చెందిన సంఘం సభ్యత్వం పొందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట లు పాల్గొన్నారు.

# కీలక భూమిక పోషించాలి

### జాతీయ ప్రచారక్ పెట్రియాటి చీఫ్ శివకరణ్ సింగ్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** సనాతన ధర్మం,సంస్కృతి పరిరక్షణలోసమాజం కీలక భూమిక పోషించాలిజాతీయ ప్రచారక్ పేట్రియాటిక్ శివకరణ్ సింగ్ శుక్రవారం వనపర్త లో అన్నారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఫతేపూర్ జిల్లా ఖరోలి నుండి పాదయాత్ర చేపట్టి భారత, చైనా సరిహద్దు నీలం లోయ గుండా కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడి నుండి మళ్ళీ తిరిగి ఖరోలీకి పాదయాత్ర చేస్తూ నిన్న రాత్రి వనపర్తి పట్టణానికి చేరుకున్న సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు కావలి శీను బీజాపూర్ తిరుపాజీ విశ్వహిందూ పరిషత్ వాకిటి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో అయన కి సాధర స్వాగతం పలికి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ ప్రచారక్ పేట్రియాటి శివకరణ్ సింగ్ మాట్లాడుతూభరతమాతను పరమవైభవ స్థితిలో నిలుపుటకు సమాజాన్ని సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉందని అందుకు తన పాదయాత్ర ఒక భూమిక కావాలన్నదే తన లక్ష్యమని, ప్రపంచంలో ఎక్కడ లేని యువ శక్తి దేశ సొంతమని

వారి శక్తియుక్తులు దేశహిత ానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. వ్యసన ధోరణల నుండి విముక్తి కల్పించి, దేశప్రయోజనాలకు వీలుగా వారిని తగురీతిలో సన్నద్ధం చేయటానికే తాను పాదయాత్ర చేపట్టినట్లు వివరించారు. ఈదేశాన్ని సుసంపన్నమైన, బలీయమైన, పటిష్టమైన స్థితిలో నిలపటానికి సమాజాన్ని జాగృతం చేయటమే తమ పాదయాత్ర లక్ష్యమన్నారు.



# మృతు రాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గోవిందు ఈదమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు అందజేయడం జరిగింది.అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేణు రెడ్డి 2,000 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,విన్నాల దామోదర్, శెట్టి రాజశేఖర్,బొడ్డే కిషన్,మట్ట అంజయ్య, ఏదుల మచ్చేందర్,జక్కుల మల్లేష్,పవన్ వాల్మీకి,అంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నంచర్లలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో 6 లక్షల నిధులతో ఎం జి ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా మంజూరైన సీసీ రోడ్డ పనులను మెయిన్ రోడ్డు బి.అంజిలయ్య ఇంటి నుండి చొప్పరి గేరి వరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.యం. నారాయణ, గ్రామ ప్రత్యేకాధికారి (ఏఈ) ముతిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో గల్లి గల్లి కి సిసి రోడ్లు వేయడం జరుగుతుందని ప్రస్తుతం మట్టి రోడ్లు లేని గ్రామాల లక్ష్యంగా ప్రభుత్వం సిసి రోడ్లు మంజూరు చేసి నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నాచెడ్ మాజీ సర్పంచ్ జి. పుల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జి. సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డి.విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మికాంత్ రెడ్డి, సి.హనుమంతు, వెన్నాచెడ్ పులేందర్ రెడ్డి జే.నరేష్, ఎం.అంజి, బి. చెన్నయ్య, బోయిన బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి



## నేటినుంచే బడి బయటి పిల్లల సర్వే

## వనపర్తి విద్య అధికారి హమ్మద్ అబ్దుల్ ఘని

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వమునేటి నుండి బడి బయటి విద్యార్థుల సర్వే జనవరి 30వ తేదీ వరకు నిర్వహించబడుతుంది అని వనపర్తి జిల్లా విద్యాధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని నిశనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మన జిల్లాలోని 15 మండలాలు 35 క్లస్టర్లలో గల క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ %జ=ా% ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ IERP లు సర్వేలో భాగంగా వారి యొక్క క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించి బడికి దూరమైన విద్యార్థులను గుర్తిస్తారు. 6 నుండి 19 వయసు గల బడి బయటి విద్యార్థులను గుర్తించడం జరుగుతుంది. పాఠశాలకు 30 రోజుల కన్నా ఎక్కువగా గైర్హాజర్ అయిన విద్యార్థులను బడి బయటి విద్యార్థులు గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించుటకు ఈ కార్యక్రమం చేపట్టబడినదిని . మన జిల్లాలో ఇటుక బట్టీల దగ్గర మెకానిక్ షాపులలో పత్తి చేలలో పనిచేసే బాల కార్మికులు ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన బాలలను గుర్తించి వారిని సమీప పాఠశాలలో చేర్పించి వారికి విద్య కొనసాగే విధంగా తగు చర్యలు చేపట్టబడును అని . జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలని సూచించినారు. ఈరోజు వనపర్తి పట్టణ సమీపంలో గల మెట్టుపల్లి దగ్గర ఉన్న ఇటుక బట్టీల దగ్గర గల విద్యార్థులను కలిసి వారికి విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది క్లస్టర్ రిసోర్స్ పర్సన్ బాలవర్ధన్ పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించుకుందాం,

## గ్రామాభివృద్ధికి పాటుపడదాం.

## ధరణి పోర్టల్ లో అర్హులైన రైతులకు అన్యాయం

## నేడు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతితో ప్రతి ఒక్కరికి న్యాయం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలన్నింటిని పరిష్కరించుకుందామని రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి నేడు భూభారతి రూపొందించిందని సమస్యలున్న ప్రతి ఒక్కరు స్థానిక తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్లి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఖిల్లా ఘణపురం మండలం ఎన్కి తండాలో శుక్రవారం నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 40,000 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టిన మిషన్ భగీరథ పనుల ద్వారా గ్రామాలలో ఇప్పటికీ తాగునీటి సమస్యలు ఉన్నాయని నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం నేటికీ మూడు కోట్ల రూపాయల సొంత నిధులు ఖర్చు చేశానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎనికి తాండాలో కొంతమంది రైతుల భూములను ధరణి లో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని కొందరు' దళారులు సొంతం చేసుకుని ప్రభుత్వ డబ్బులను స్వాహా చేస్తున్నారని అలాంటి వారిపై చట్టపరమైన విచారణ చేపట్టి నిజమైన లబ్ధిదారులకు చెల్లింపులు చేస్తామని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

నేటి ఇందిరమ్మ రాజ్యంలో అవినీతికి పాల్పడే వారిని తన్ని తరిమేయాలని ఎవరూ కూడా మీ మీ పనులు చేయించుకునేందుకు లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా నేను కాంగ్రెస్ ఎంపీగా మల్లు రవి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గ్రామస్థాయిలోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే ప్రజా ప్రతినిధులు అయితే అభివృద్ధి తొలి తెగ దిన జరుగుతుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, మాజీ ఎంపిటిసి సభ్యురాలు విజయలక్ష్మి, వెంకట్రావు, నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్,ప్రకాష్, క్యామరాజు విజయ్ కుమార్ రాజు నాయక్ ఆర్య నాయక్ మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, ఎటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి.

## ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి

## : పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** బ్యాంకు అధికారులు సిబ్బంది, పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించవచ్చని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి పేర్కొన్నారు. శుక్రవారం సిపి పోలీసు కార్యాలయంలో కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఎసిపి లు వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి లో జరిగిన బ్యాంకు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ లో 109 బ్యాంకు లు, 79 ఏటీఎం సెంటర్స్ ,మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకు లు, 89 ఏటీఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సిపి ఆదేశించారు. నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రామగుండము కమీషనరేట్ పోలీసులు నిర్వహించిన ఆడిట్లో దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు సెక్యూరిటీని నియమించాలని, దోపిడీ సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దానిపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి డ్యూటీలో ఉన్న గార్డుకు బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద ఒక DFMD (డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్)ను ఏర్పాటు HHMD (హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్) అందించాలి.

సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలి.

కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండండి. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు అదేవిధంగా %ణు=% లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు కావున %ణు=% లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో దాచాలి. అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్లో భాగమైన నిజమైన కస్టమర్లు మరియు అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి మరియు ఆయుదాలు ఉపయోగం పై సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇవ్వాలని,సెక్యూరిటీ గార్డ్, బ్యాంకు లోపల మరియు బయట పరిసరాలను,వ్యక్తులను వారి కదలికలు, ప్రవర్తనలను గమనిస్తూ ఉండాలి. బ్యాంక్ అధికారులను కూడా ఆదేశించారు.

ఏటీఏమ్లలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్లైన్ మరియు పోలీస్ స్టేషన్ల సంప్రదింపు నంబర్లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఉంచాలి, తద్వారా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు అవి సులభంగా కనిపిస్తాయి. ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులను రోజుకి తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం ఉంచాలి. పని వేళల్లో మరియు తర్వాత బ్యాంకు ఆవరణలో కూర్చోవడానికి బదులు, బయట ప్రధాన ద్వారం వద్ద ఉండి అప్రమత్తంగా విదులు నిర్వహించాలి బ్యాంకు సమయం తరువాత బ్యాంకు ను పూర్తిగా డోర్స్ క్లోజ్ చేసి పని చేసుకోవాలి. బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి వారిని దోచుకుంటారు. బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి.

రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని సూచించారు.

ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా జలప్రభ పథకం ఎస్సీ రైతులకు వర్తింపచేయాలి

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



**అగ్నిధార న్యూస్, (వెంకటాపురం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపె డుతున్న ఇందిరా జలప్రభ పథకం ఎస్సీ రైతులకు కూడా వర్తించే విధంగా చూడాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని బెస్త గూడెంలో నేతకాని కులస్తులు అత్యవసర ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ జలప్రభ స్కీమ్'లో ద్వారా గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు ఇస్తామని ప్రకటించినందుకు హర్షిస్తున్నామన్నారు, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ కింద 4 ఎకరాల్లోపు భూములు సాగు చేస్తున్న 2.30 లక్షల మందికి బోరు వేసేందుకు, మోటార్కు అయ్యే ఖర్చును కూడా అందిస్తూ ఒక్కో రైతు యూనిట్ ఖర్చు రూ.6 లక్షలుగా నిర్ణయించినందుకు సంతోషిస్తున్నామన్నారు. కానీ ఎస్టీలతో వందల ఏళ్లుగా మమేకమై నివసిస్తున్న ఎస్సీలకు ఈ పథకంలో అవకాశం కల్పించిక పోవడం బాధాకరమన్నారు. ఏజెన్సీ ఎస్సీలకు పుట్టిన భూమిపై హక్కులు లేవని, రాజకీయ రిజర్వేషన్ లేదని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని అన్నారు. కారణంగా ఏజెన్సీ దళిత సమాజం అన్ని విధాలుగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ రైతులంతా చిన్న సన్న కారు రైతులేనని వారికి కూడా సాగులో ఉన్న భూములకు హక్కులు కల్పించి ఇందిరా జలప్రభ పథకం వర్తింపచేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు రామటెంకి నవీన్, జాడి వెంకటేశ్వర్లు, రామటెంకి జానకిరావు, జిమిడి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# పల్లె నుండి పరిశోధకుడిగా...

## - మంథని గురుకుల ఉపాధ్యాయుడికి గౌరవ డాక్టరేట్

## - రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్ పొందిన సుధాకర్



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో విధులు నిర్వహిస్తున్న సోషల్ అధ్యాపకుడు సుధాకర్ రాజనీతి శాస్త్రంలో గౌరవ డాక్టరేట్ పట్టా పొందినట్లు కాకతీయ యూనివర్సిటీ నుండి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని చింతగూడెం గ్రామానికి చెందిన గోస్కుల రామయ్య, అదెమ్మ దంపతులకు జన్మించిన సుధాకర్ కాకతీయ యూనివర్శిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వీరన్న పర్యవేక్షణలో "పర్ఫామెన్స్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ రేసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ కేస్ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ "అనే సిద్ధాంత గ్రంధానికి కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. మారుమూల ప్రాంతములో జన్మించిన గోస్కుల సుధాకర్ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఆయుధాలను చేతబట్టే అటవీ ప్రాంతంలో పుట్టి, మహనీయుల ఆలోచనతో ప్రభావితమైన సుధాకర్ ఉన్నత ఆలోచనతో ఉన్నత విద్యపై మక్కువ పెంచుకుని పీజీ, ఎం ఇడి, ఎల్ ఎల్ బి, పూర్తి చేసి ప్రస్తుతం సోషల్ వెల్ఫేర్ లో పి జి టి గా పని చేస్తూనే డాక్టరేట్ పొంది యువతకు ఆదర్శ%శీ%గా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ ను సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ మనోహర్, రీసెర్చ్ సూపర్ వైజర్ ప్రొఫెసర్ వీరన్న, ప్రొఫెసర్ సంజీవరెడ్డి, ప్రొఫెసర్ రామచంద్రం, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్, బి ఓ స్ చైర్మన్ డాక్టర్ క్రిష్ణయ్య, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజులు మరియు స్కాలర్స్ అభినందించారు.

# బొగ్గు గని పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలి.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గని రిటైర్డ్ ఉద్యోగులు , కార్మికుల పెన్షన్ పెంపుదల సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సింగరేణి భవన్ హైదరాబాద్ లో జరుగుతున్న 183 వ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సమావేశానికి విచ్చేసిన కోల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సి.ఎం.పి.ఎఫ్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ విక్రమ్ దేవ్ దత్తా కు , ఎఐటియుసి జాతీయ అధ్యక్షులు రామేంద్ర కుమార్, హెచ్.ఎం.ఎస్ నాయకులు రాకేష్ కుమార్, సిఐటియు నాయకులు డి.రామానందన్ బోర్డు ఆఫ్ ట్రస్ట్ సభ్యులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం 1998 నుండి ప్రారంభించిన్నప్పటి నుండి బొగ్గు కార్మికులకు రిటైర్డ్ అయిన రోజు నుంచి ఎంత మంజూరు చేయబడిందో అంతే చెల్లించడం వలన అతి తక్కువ పెన్షన్ తో జీవించలేక పోతున్నారు.పెన్షన్ నిధి బలోపేతం చేస్తూ రిటైర్డ్ ఉద్యోగి గౌరవప్రదమైన జీవితం గడపడానికి వారి అవసరాలకు అనుగుణంగా నెలవారి పెన్షన్ సవరించాలని అధికారులకు,మంత్రులకు,రాజకీయ నాయకులకు వినతి పత్రాలు అనేక వేదికల ద్వారా సమర్పించడం జరిగింది.కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు. అన్ని పత్రాలు ఆన్ లైన్ కంప్యూటరైజేషన్ చేసిన తరువాత కూడా పెన్షన్ మంజూరు చేయడానికి రెండు మూడు నెలలు ఎదురు చూడవలసి వస్తుంది.దీనికి ఎస్ బి ఐ ధన్ బాద్ లో జరుగుతున్న జాప్యం నివారించాలి. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, బ్యాంకుల వద్ద ఉన్న ఉద్యోగుల సమాచారం మేరకు సవరించిన పెన్షన్ పే ఆర్డర్లు జారీ చేయాలి.రివైజ్ పెన్షన్ పే ఆర్డర్ పొందినప్పటికి పెన్షన్ పొందటానికి అధికారుల సంతకాల కొరకు వృద్ధాప్య వితంతువులు తిరగవలసి వస్తుంది.బ్యాంక్ అధికారులకు తగిన మార్గదర్శక సూత్రాలు ఉన్నప్పటికీ అమలు కావడం లేదని,2024 మార్చి 8 న ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం అందరికి కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్ లు వారికి ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు.

# తెలుపు రేషన్ కార్డు అమలు పై ఇంటింటి సర్వే



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 17.:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తెలుపు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు అమలులో భాగంగా..మందమర్రి పట్టణంలోని,గాంధీ నగర్ మరియు ఒర్రెగడ్డ 18 వ వార్డులో ఇంటింటి సర్వే చేపట్టారు.మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు,సర్వేలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ...అర్హులైన నిరుపేదలను గుర్తించి తెలుపు రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లను అమలు చేయడంలో భాగంగా,ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మాటి ఎంసి రఘురామ్, వార్డు అధికారి నిహారిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డు బూత్ ఇంచార్జి యువ నాయకులు జావిధ్ ఖాన్ వేముల శ్రీనివాస్,సమయ్యా, మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ, ఇషాక్,అలువాల వెంకటేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు సర్వే ను పరిశీలించిన కలెక్టర్

**నల్గొండ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నూతన రేషన్ కార్డుల జారీలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ సర్వే బృందాలను ఆదేశించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి ,గుమ్మడవెల్లి గ్రామపంచాయతీలలో నూతన రేషన్ కార్డుల జారీ కై నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు.రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా ఆధారంగా దరఖాస్తుదారుల ఆదాయం, ఆర్థిక పరిస్థితి, కుటుంబ వివరాలు, తదితర అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని అర్హులను రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని ,జాబితాను గ్రామసభలో ఆమోదం తీసుకుని పంపించాలని ఆదేశించారు .ఎట్టి పరిస్థితులలో అనర్హులు రేషన్ కార్డులకు ఎంపిక కావద్దని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని, అలాగే నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హుల జాబితాను చదివి వినిపించి ఆమోదం తీసుకొని పంపించాలని చెప్పారు . దేవరకొండ ఆర్డిఓ వై.రమణారెడ్డి, తహసిల్దార్ ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# హైదరాబాద్ లో సీ ఎం పీ ఎఫ్ 183వ, బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం

**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 17.:** సింగరేణి భవన్, జనవరి .17-2025.

కోల్ మైన్స్ ప్రావిడెండ్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్) 183వ, బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశంలో.. శుక్రవారం హైదరాబాద్ లోని,సింగరేణి భవన్ లో జరిగింది.కేంద్ర బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి శ్రీ విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన,ఈ సమావేశంలో ,పింఛన్దారుల సంక్షేమం దృష్ట్యా పింఛన్ నిధి సుస్థిరతకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.తొలిసారిగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశంలో,కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు,కార్మిక సంఘాల ప్రతినిధులు, సీఎంపీఎఫ్ అధికారులు,బొగ్గు కంపెనీల ప్రతినిధులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ద్వారా..దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం కోసం సీఎంపీఎఫ్ ద్వారా..సేవల అందిస్తున్న విషయాన్ని బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి,విక్రమ్ దేవ్ దత్ గుర్తుచేశారు.ఈ పింఛన్ సేవలను మరింత మెరుగు పరచడంతోపాటు, కార్మికులకు పింఛన్ భద్రతను కల్పించడంపై విస్తృతంగా చర్చించారు. పింఛన్ నిధిని ఆర్థికంగా పరిపుష్టి పరచడం,పింఛన్ నిధిని అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో.. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి,శ్రీమతి రూపిందర్ బ్రార్,సంయుక్త కార్యదర్శి, ఫైనాన్సియల్ సలహాదారు మిస్ నిరుపమా కొట్రూ,డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీమతి సంతోష్,సీ ఎం పీ ఎఫ్ కమిషనర్,విజయ్ కుమార్ మిశ్రా,యూనియన్ల నుంచి బోర్డు ఆఫ్ ట్రస్టీలు రామేంద్ర కుమార్, కె.లక్ష్మారెడ్డి, డిడి.రామానందన్,రాకేశ్ కుమార్,ఆశీశ్ క్రిష్ణ మూర్తి, డి.ఎన్.సింగ్,సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్, ఎస్ఈసీఎల్,సీ.ఎండీ డాక్టర్ ప్రేమ్ సాగర్ మిశ్రా,కోలిండియా డైరెక్టర్(పర్సనల్)డాక్టర్ వినయ్ రంజన్,డైరెక్టర్ (ఫైనాన్స్) ముకేశ్ అగర్వాల్ హాజరయ్యారు.సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వరరెడ్డి, జీ.ఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం (వెల్ఫేర్) శ్రీనివాసరావు, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ శ్రీహరి పచౌరి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ గడ్డం వెంకటస్వామి స్మారక క్రికెట్ టోర్నమెంట్ 20 25



**అగ్ని ధార న్యూస్.మందమర్రి జనవరి 17.:** మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలో జరిగే స్వర్గీయ గడ్డం వెంకటస్వామి,(కాక) స్మారక క్రికెట్ టోర్నమెంట్ -2025 కి ముఖ్యఅతిథిగా..తిరమల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... క్రీడాలు యువతలో ప్రతిభను వెలికి తీయడంలో మరియు సామాజిక విలువలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి క్రీడలతోపాటు,వ్యక్తిత్వ వికాసానికి కృషి అని అన్నారు.అలాగే టోర్నమెంట్ కి తనవంతు కృషి చేస్తానన్నాడు.ఈ కార్యక్రమంలో భాగంగా మేనేజ్మెంట్ సభ్యులు మాజీ సర్పంచ్ చంద్రకళ,బచ్చలి రాములు,ఎండి తాజుద్దీన్,యాదగిరి మల్లేష్,లింగయ్య యాదవ్,రామగిరి కుమార్ స్వామి,మాట్లాడుతూ... స్వర్గీయ గడ్డం వెంకటస్వామి క్రికెట్ టోర్నమెంట్ 2025 ను సారంగపల్లి లో నిర్వహించడం వలన మందమర్రి మండలంలోని, చుట్టుపక్కల గ్రామాల యువతను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు.

# కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి






## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి.

## జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ

## సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి , జనవరి -17:** సమైక్యత జిల్లా కలెక్టరేట్ నుంచి పనిచేసే ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... కార్యాలయాల నిర్వహణ సరిగ్గా లేవని, టాయిలెట్స్ మెయింటెనెన్స్ మరింత మెరుగ్గా ఉండాలని అన్నారు. మన కార్యాలయాలో విధులు నిర్వహించే సిబ్బంది డైనింగ్ హాల్ వద్ద లంచ్ చేయాలని, ఆ డైనింగ్ హాల్ ను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యాలయ రికార్డులు సరిగ్గా పెట్టుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని అన్నారు. మన కార్యాలయంలో అనవసరమైన రికార్డులు , చాలా పాతకాలం నాటి ఫర్నిచర్ ను తొలగించాలని అన్నారు.మన కార్యాలయాల్లో పాత పాడైపోయిన బీరువాలు అధికంగా ఉండటం వల్ల ఎక్కువ ప్లేస్ వాటికి పోతుందని, వాటి స్థానంలో నూతన ఫర్నిచర్ ఏర్పాటు చేస్తే మనకు స్పేస్ దొరుకుతుందని అన్నారు. రాబోయే నాలుగు రోజులలో కార్యాలయంలోని స్టాఫ్ వినియోగించుకుని ప్రతి కార్యాలయం శుభ్రం చేసుకోవాలని అన్నారు. మన కార్యాలయంలో ఒక ఫైల్ ఎక్కడ ఉంది అంటే వెంటనే తీసే విధంగా సర్దుకోవాలని, గజి బిజిగా ఫైల్స్ పెట్టడం వల్ల అత్యవసర సమయాలో దొరకడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఆఫీస్ పారిశుధ్య నిర్వహణ పట్ల బాధ్యతగా ఉండాలని, తమ కార్యాలయంతో పాటు కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఫ్లోర్ వద్ద అదనంగా మరో మూడు పైప్ లైన్ ఔట్ లెట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మన కార్యాలయంలోని పాత పాడైపోయిన ప్రస్తుతం ఉపయోగంలో లేని ప్రింటర్లు సామాన్లను వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, కార్యాలయ డ్యూటీ సమయంలో క్షేత్రస్థాయి తనిఖీలకు వెళితే రికార్డులలో ఆ వివరాలు నమోదు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలకు అభినందనలు,,

## అభినందించిన సీనియర్ జర్నలిస్టు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ( గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** గోదావరిఖని పట్టణంలో లయన్స్, క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిషాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం లైన్స్ క్లబ్ సేవలను అభినందించింది, శుక్రవారం ఉదయం గోదావరిఖని ఓల్డ్ అశోక్ సమీపాన ఏర్పాటుచేసిన ఉచిత అల్పాహార కార్యక్రమాన్ని ఉచిత, షుగర్ టెస్ట్ క్యాంపులను, లయన్స్ క్లబ్ నిర్వాహకులు,శ్రీ కుంజపురం రాజేందర్ ఇతర సభ్యుల ఆహ్వానం మేరకు, సీనియర్ జర్నలిస్టు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ), శ్రీ బొంకూరి మధు , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ లు, హాజరై కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది, లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు, బంక రామస్వామి ముడతనపల్లి సారయ్య తదితరు లైన్స్ క్లబ్ నిర్వాహకులు ఉన్నారు

# ఆర్టిజన్స్ కార్మికులను రెగ్యులర్ పోస్టుల్లోకి కన్వర్షన్ చేయాలని వినతి పత్రం అందచేత

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తెలంగాణ విద్యుత్ ఆర్టిజెన్స్ జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టుల్లోకి కన్వర్షన్ చేయాలని కోరుతూ జనవరి 20 నుండి 24 వరకు నిర్వహించే శాంతియుత రిలే నిరాహార దీక్షలకు విద్యుత్ అధికారులు ఉద్యోగ సంఘాల నాయకులు అసోసియేషన్ సంఘాల నాయకులు ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న దీక్షలకు మద్దతు తెలపాలని కోరడం జరిగింది, ఆర్టిజన్ల ఏకైక డిమాండ్ అయిన కన్వర్షన్ సాధన కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు తమరి మద్దతు తెలపాలని, అలాగే రోజువారి విధి నిర్వహణలో ఆర్టిజన్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వీలైనంత త్వరగా స్పందించి చర్యలు తీసుకోవాలని టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ పెద్దపల్లి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టివి ఏసి జెఏసి స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ సుంకరి సదానందం, పెద్దపల్లి జిల్లా చైర్మన్ కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్టరాజు, కో-చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, ఎల్లన్న, కో-కన్వీనర్లు కె.రఘు, సందీప్, ఫైనాన్స్ సెక్రటరీ డి.దేవేందర్, కె.రమేష్, డి.శ్రీనివాస్, రవికుమార్, శ్యామ్, ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# అంగరంగ వైభవంగా అంగారక చతుర్థి వేడుకలు



## గణనాథున్ని దర్శించుకుని పునీతుడైన భక్తులు

**అగ్నిధార న్యూస్ మంథని :** గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అలాగే సంవత్సరంలో ఒకసారి మాత్రమే వచ్చే అంగారక చతుర్థి శుక్రవారం రోజున రావడంతో గణనాథుని ఆలయాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. కొత్తగా చతుర్థి చేసిన వారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఒక ఆనవాయితీ. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోజపులు ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని మంగళవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. శుక్రవారం రోజున రాత్రి 10 గంటల 28 నిమిషములకు చంద్రోదయం అనంతరం స్వామివారి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయస్కారం. శుక్రవారం రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో చెప్పబడింది. శుక్రవారం రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# స్పీడ్ బ్రేకర్లు వేయాలని కమిషనర్ కు వినతి



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని బొక్కల వాగు కట్ట పై ఏర్పాటు చేసిన రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎన్ హెచ్ ఆర్ సిబీ ఎన్ జి ఓ పెద్దపెల్లి జిల్లా చైర్మన్ మాచీడి దిలీప్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. బొక్కల వాగు కట్ట పై ప్రతి రోజు ఉదయం సాయంకాలం పట్టణ ప్రజలు వాకింగ్ చేస్తూ ఉంటారు. అలాగే పాదచారులు వస్తుంటారు. ఇదే సమయంలో కొంత మంది వాహన చోదకులు వేగంగా వెళ్ళడంతో ప్రమాదాలు జరిగి ఆస్పత్రుల పాలై అప్పుల పాలవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. విలువైన జీవితాలను కూడా కోల్పోతున్నారు. గతంలో బొక్కల వాగు కట్ట పైనుంచి వెళుతూ వాహన చోదకులు వాగులో పడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. బొక్కల వాగు కట్టపైన ఉన్న రోడ్డుకు, బ్రిడ్జి వద్ద స్పీడ్ బ్రేకర్ లు, రెయిలింగ్ ఏర్పాటు చేస్తే కొంతలో కొంతైనా ఈ ఉపద్రవాలను నివారించే అవకాశం ఉంటుందని అన్నారు. మున్సిపల్ పాలకవర్గం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

## బీదర్ కాల్పులకు తెగబడ్డది బీహార్ గ్యాంగే

**హైదరాబాద్ :** హైదరాబాద్ బీదర్, అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసులో పోలీసులు పురోగతి సాధించారు. బీదర్‌లో కాల్పులు జరిపింది బీహార్ ముఠాగా గుర్తించారు. వారం రోజుల క్రితం ఛత్తీస్‌ఘఢ్ దోపిడీకి పాల్పడిన బీహార్ ముఠా.. హైదరాబాద్ నుంచి రాయ్‌పూర్.. అక్కడ నుంచి బీహార్ వైపు వెళ్లినట్లు గుర్తించారు. బీదర్‌లో రెండు రోజులుగా రెక్కీ చేసి మరీ అమిత్ కుమార్ ముఠా దోపిడీ చేసింది. అనంతరం బీదర్‌లో దోపిడీ చేసిన నగదును హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఇక్కడ రెండు బ్యాగ్‌లను కొనుగోలు చేసిన ముఠా.. అఫ్జల్‌గంజ్‌లో కొనుగోలు చేసిన బ్యాగ్‌లలోకి డబ్బులు నింపి అనంతరం పరారయ్యారు. పలు దోపిడీ కేసులో అమిత్ కుమార్ కీలక నిందితుడుగా ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ పోలీసులతో బీదర్ పోలీసులు కలిసి రాయ్‌పూర్ వెళ్లారు. రాయ్‌పూర్, బీహార్‌లో పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి దుండగులను పట్టుకుందనేందుకు యత్నిస్తున్నారు.??

## కేటీఆర్ శాంతియుతంగా ధర్నా చేయాలి

మాజీ ఎంపీ వి.హనుమంత రావు




**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల గురించి ఢిల్లీలో మాట్లాడిండు. కేటిఆర్ కు దమ్ముంటే ఢిల్లీలో మాట్లాడాలని మాజీ ఎంపి వి హనుమంతరావు అన్నారు. ఆయన శాంతి యుతంగా ధర్నా చేస్తే ఆరోగ్యం బాగుంటుంది. పవర్ లో ఉన్నప్పుడు ధర్నా చౌక్ గుర్తు రాలేదు. మేము కాపాడిన ధర్నా చౌక్ లో కేటిఆర్ రోజు ధర్నా చేసినా మాకు అభ్యంతరం లేదని అన్నారు. అమిత్ షా నిండు రాజ్య సభ లో అంబేద్కర్ ను అవమానించిండు. ఇప్పుడు భారత దేశాన్ని ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భగవత్ అవమానిస్తుండు. 1947 లో స్వాతంత్ర్య వస్తే..రామ మందిరం అయోధ్యలో కట్టినప్పుడు నిజమైన స్వాతంత్ర్య వచ్చిందని మోహన్ భగవత్ అంటుండు. భగత్ సింగ్ ,వల్లభాయ్ పటేల్ ,గాంధీ లాంటి వారు స్వాతంత్ర్యాన్ని తెస్తే బిజేపి వాళ్ళు చరిత్రను వక్రీకరిస్తున్నారు. వీళ్లలో ఇంకా మార్పు రాలేదు. వాళ్ళు తప్పు చేస్తే రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నాడు. భారత దేశాన్ని అవమనిస్తారా అని రాహుల్ గాంధీ అంటే ఆయనను వక్రీకరిస్తున్నారని ఆరోపించారు.

## 100 మంది పంచాయితీ కార్యదర్శులకు సర్వీస్ బ్రేక్

**నల్గొండ :** నల్గొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. 100 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ ను బ్రేక్ చేశారు. నెలల తరబడి విధులకు గైర్హాజరు కావడంతో కలెక్టర్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి.నల్గొండ జిల్లా పరిధిలో పని చేస్తున్న పలువురు పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరుకావటం లేదు. ఇదే విషయం కలెక్టర్ దృష్టికి చేరింది. రంగంలోకి దిగిన కలెక్టర్ విచారణ చేపట్టారు. అయితే 100 మంది పంచాతీయ కార్యదర్శులు? విధులకు హాజరుకావటం లేదని గుర్తించారు. వీరంతా కూడా గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మాసం వరకు కూడా ఆఫీసులకు రానట్లుగా తేలింది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే వీరంతా కూడా దుమ్మా కొట్టనట్లు విచారణలో గుర్తించారు. దీంతో కఠిన చర్యలకు సిద్ధమైన జిల్లా కలెక్టర్? సంబంధిత కలెక్టర్లపై చర్యలు తీసుకున్నారు. సర్వీస్ బ్రేక్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పని చేస్తున్న చోటు కాకుండా మరో చోటకు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.నిజానికి ఇన్ని రోజులపాటు సమాచారం లేకుండా విధులకు డుమ్మా కొట్టే సిబ్బందిని సస్పెండ్ చేయాల్సి ఉంటుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. కేవలం సర్వీస్ బ్రేక్ వరకు కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారని? అంతేకాకుండా వారందర్నీ తిరిగి విధుల్లోకి తీసుకున్నారని వెల్లడించాయి.మరోవైపు కలెక్టర్ ఉత్తర్వులతో ఆయా పంచాయతీ కార్యదర్శులు కంగు తిన్నారు. సర్వీస్ బ్రేక్ ఆదేశాలతో భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు ఉంటాయా అనే ఆందోళన చెందుతున్నారు.

ఇటీవలే ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ:

ఇక ఇటీవల జిల్లాలోని గుర్రంపోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా కలెక్టర్ త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సమయంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరిలాల్‌తో పాటు విధుల్లో ఉండాల్సిన ఎనిమిది మంది ఉద్యోగులు ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.ఒప్పంద ఉద్యోగులైన ఫార్మాసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్లు శ్రీనివాస్, అరుణ జ్యోతి, ఎల్లమ్మలను విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇద్దరు ప్రభుత్వ సిబ్బంది అయిన ఫార్మాసిస్టు భాగ్యమ్మ, అటెండర్ లక్ష్మీనారాయణలను సస్పెండ్ చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు.

## షేక్ పేటలో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని షేక్‌పేట్ భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం ఐదున్నర గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. షేక్‌పేట్‌లోని రిలయన్స్ ట్రెండ్స్ షాపు ఉన్న బిల్డింగ్‌లో ఈ ఘటన జరిగింది. అదే బిల్డింగ్ లో సెకండ్ ఫ్లోర్‌లోవున్న ఆకాష్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో తొలుత మంటలు చెలరేగాయి.అక్కడి నుంచి పైఅంతస్తులకు మంటలు వ్యాపించాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే చుట్టు పక్కల ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజన్లు అక్కడికి చేరుకున్నాయి. దాదాపు మూడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయి. ప్రమాద సమయంలో బిల్డింగ్‌లో ముగ్గురు వ్యక్తులున్నారు. వారిని సురక్షితంగా కాపాడారు ఫైర్ సిబ్బంది.ఈ ఘటనపై జిల్లా ఫైర్ ఆఫీసర్ స్పందించారు. సెకండ్ ఫ్లోర్‌లో అధికంగా ఫర్నిచర్ ఉండడంతో పైఅంతస్థుల వరకు మంటలు వ్యాపించాయన్నారు. ఇంకా లోపల ఎవరైనా ఉన్నారా అనేదానిపై తనిఖీ చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అగ్నిప్రమాదం ఎలా జరిగింది? అనేదానిపై విచారణ మొదలైంది. షార్ట్ సర్క్యూట్ కారణమా? లేక మరేమైనా జరిగిందా? అనేదానిపై లోతుగా విచారణ మొదలుపెట్టారు అధికారులు.

## పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్

**గద్వాల :** గద్వాల జిల్లాలోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ నందు డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఎస్. ఎస్. సి, ఆర్ ఆర్ బి మరియు బ్యాంకింగ్ సేవల యందు వందరోజులు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు టి . జి.బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కోచింగ్ కొరకు బీసీ విద్యార్థులకు 75% ఇతర విద్యార్థులకు 25% రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఆన్లైన్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఫిబ్రవరి 15 నుండి కోచింగ్ తరగతులు ప్రారంభం చేయనున్నట్లు,కోచింగ్ అనంతరం స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వయోపరిమితి 39 సంవత్సరాలు ఉండి,తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి 1.50 లక్షల లోపు పట్టణ ప్రాంత వాసులకు 2.00 లక్షల లోపు కలిగి ఉండాలని అన్నారు. ఇతర వివరములకు ఫోన్ నెంబర్: 08546-293022, సెల్ నెంబర్: 9985434941 కి సంప్రదించాలని ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## షాబాద్‌లో బీఆర్ఎస్ రైతు దీక్ష పాల్గొన్న కేటీఆర్

**వికారాబాద్ :** ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసానికి వ్యతిరేకంగా ఇవాళ చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో రైతు దీక్ష ను బీఆర్ఎస్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు హాజరయ్యారు.

# పకడ్బందీగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**అగ్నిధారన్యూస్ రామగుండం, జనవరి17:**-రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విటల్ నగరలో ప్రమాదకరంగా పగుళ్లు చూపిన వంతెన పరిశీలించిన అదనప కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గౌతమి నగర్ లోని కాంపోస్టు యార్డ్, డ్రై రిసోర్సెస్ సెంటర్ ను పరిశీలించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

అనంతరం ఆదనపు కలెక్టర్ పారిశుధ్య వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ... ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్షేత్రస్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు. సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పడ వేయకుండా డంపింగ్ యార్డ్ కు రవాణా చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు ప్రకారం పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన ఉపకరణాలు దుస్తులు వగైరా వెంటనే అందజేయాలని అధికారులను అదుపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రామలింగ, ఈఈ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ రాథోడ్, పర్యావరణ ఇంజనీరింగ్



మధుకర్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బ్యాంక్ సిబ్బంది అంతర్గత, ఏటీఎంల భద్రతపై అప్రమత్తంగా వుండాలి

**హుస్నాబాద్ :** బ్యాంక్ మేనేజర్లు తో అంతర్గత భద్రత, ఏటీఎంలో భద్రత సీసీ కెమెరాల పనితీరు పై హుస్నాబాద్ ఏసీపి వాసాల సతీష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి బ్యాంకు మరియు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. బ్యాంకు సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనబడినప్పుడు వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని అయన సూచించారు. బ్యాంకులలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు. సెక్యూరిటీ గార్డ్స్ లేని బ్యాంకులలో సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అలారం సిస్టం పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు లలో ఏదైనా సంఘటన జరిగితే కేసుల పరిశోధనలో బ్యాంకు అధికారులు సహకరించాలని సూచించారు. బ్యాంకులో తప్పకుండా సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలన్నారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం, డబ్బులు, కాపాడడానికి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. బ్యాంకులో ఉన్న కిటికీలు, డోర్స్, స్ట్రాంగ్ రూమ్, 15 రోజులకు ఒకసారి వాటి యొక్క పనితీరు గురించి తనిఖీ చెయ్యాలని సూచించారు. బ్యాంకులలో పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పగలు రాత్రి విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది తనిఖీలు చేస్తారని చెప్పారు. సీసీ కెమెరాలు బ్యాంక్ ఇన్ సైడ్, అవుట్ సైడ్ మెయిన్ రోడ్డుపై కూడా ఏర్పాటు చేసుకున్నచో ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి బాగా ఉపయోగపడతాయని సూచించారు. బ్యాంకు మేనేజర్లు సంబంధిత ఎస్సైల సెల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఏదైనా సంఘటన జరిగితే త్వరగా సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుండి ఇతర



బ్రాంచీలకు డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు అన్ని సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుంచి వివిధ బ్రాంచీలకు క్యాష్ తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో బ్యాంకులపై జరుగుతున్న సంఘటనపై బ్యాంకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి సైబర్ పోలీస్ పోర్టల్ ఏ విధంగా పనిచేస్తుంది డబ్బులు ఏవిధంగా ఫ్రిజ్ అవుతున్నాయి ఏ బ్యాంకు నుండి ఏ బ్యాంకు ట్రాన్సాక్షన్ అవుతున్నాయో ఎలా అమౌంట్ ఫ్రీజ్ అవుతుందో తదితర విషయాల గురించి బ్యాంకు అధికారులకు అవగాహన కల్పించడం జరిగింది. తెలుగులో మాట్లాడి సైబర్ నేరాలు చేయుచున్నారని వారి పట్ల కూడా బ్యాంక్ అధికారులు, మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు పోలీస్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి సైబర్ నేరాలు జరిగిన బాధితులకు డబ్బులు రిటన్ వచ్చే విధంగా కోఆర్డినేషన్తో విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలలో బాధితుల అమౌంట్ ఓల్డ్ అయిన, ఫ్రిజ్ అయినా బ్యాంకులో ఇన్వెస్టిగేషన్ గురించి బ్యాంకు స్టేట్మెంట్ బేసిక్ ఇన్ఫర్మేషన్ బ్యాంకు అధికారులు త్వరగా ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో వివిధ బ్యాంకుల మేనేజర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**క్యాజువాలిటీ, డయాలసిస్, ఎం సి హెచ్ విభాగాల తనిఖీ, రిజిస్టర్లు, మందుల స్టాక్ పరిశీలన**

**రోగులతో ముఖాముఖి మాట్లాడి వైద్య సౌకర్యాలపై ఆరా**

**నల్గొండ :** నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం దేవరకొండ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మాత శిశు సంరక్షణ విభాగాన్ని ,క్యాజువాలిటీని, డయాలసిస్ విభాగాలను తనిఖీ చేసి అక్కడ సౌకర్యాలు, రోగుల వివరాలను సూపరింటెండెంట్ బి. మంగ్త్య నాయక్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలను, అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లను తనిఖీ చేసి పరిశీలించారు. ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో ముఖాముఖి మాట్లాడి సమయానికి వైద్యులు ఆసుపత్రికి వస్తున్నారా? ఎవరైనా మిమ్మల్ని వైద్యం కోసం డబ్బులు అడుగుతున్నారా? వైద్య చికిత్సలు ఎలా అందిస్తున్నారు ?అని ఆరా తీశారు . ఆసుపత్రి సూపరింటీండెంట్, వైద్యులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా ? ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని అడగగా,నీటి సమస్య ఉందని, సూపరింటిండెంట్ జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతోపాటు, రాత్రి సమయాల్లో కొంతమంది మద్యం తాగి ఆసుపత్రికి వస్తున్నారని అందువల్ల ఆస్పత్రి ఆవరణలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, పోలీసు అధికారులతో మాట్లాడి పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు అంతేకాక ఆసుపత్రిలో నెలకొన్న నీటి సమస్యను తక్షణమే తీర్చాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య ఎలా ఉందని? డాక్టర్ల పనితీరు తదితర విషయాలను అడిగి కనుక్కున్నారు. దేవరకొండ



ప్రాంతంలో మొత్తం గిరిజనులు ఎక్కువగా ఉంటారని, వారందరికీ మంచి వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా దేవరకొండ పరిధిలో మాత, శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉందని వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలోకి పశువులు, జంతువుల వంటివి రాకుండా గేటు వద్ద పశువుల ట్రాప్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ దేవరకొండ మున్సిపల్ పరిధిలోని తాటికల్ రోడ్ లో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ఎలా చేస్తున్నారని సర్వే బృందాలతో అడిగి తెలుసుకున్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మేరకు నూతన రేషన్ కార్డులకు అర్హత ఉన్న వాటిని ఎంపిక చేయాలని, ప్రత్యేకించి అర్హత జాబితా తయారులో ఆదాయం, ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని అర్హులైన వారిని మాత్రమే ఎంపిక చేసే విధంగా చూడాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు . దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ భీ. మంగత్య నాయక్ ,తహసిల్దార్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com